


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 02-07-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 254 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## జీఎస్టీ అమలుతో 14 రాష్ట్రాల ఆదాయం పెరిగింది

### కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ



దిల్లీ: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమల్లోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన సందర్భంగా భాజపా సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ స్పందించారు. నూతన పన్ను విధానం అమల్లోకి వచ్చిన తరవాత ప్రభుత్వ ఆదాయం పెరిగిందన్నారు. దీనివల్ల భవిష్యత్తు పన్ను శ్లాబులు రెండుకు తగ్గే అవకాశం ఉందన్నారు. ఆదాయం మరింత పెరిగితే ప్రస్తుతం ఉన్న 12శాతం, 18శాతం శ్లాబులను కలిపేసే వెసులుబాటు ఉంటుందన్నారు. అయితే భారత్ లాంటి దేశాల్లో ఒకే పన్ను శ్లాబు విధానాన్ని అమలు చేయడం దాదాపు అసాధ్యమన్నారు. పేదలు లేని, ఆర్థికంగా బలంగా తరువాయి 2లో..

## శాంతి భద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించం

- చంద్రబాబుకు భద్రత తగ్గించలేదు
- ప్రజల దగ్గర నుంచి అపూర్వ 'స్పందన'
- డీజీపీ సవాంగ్



అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఆయన సోమవారమిక్కడ మాట్లాడుతూ.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రశాంత రాష్ట్రంగా ఏపీ పేరుతెచ్చుకోవడానికి పోలీసులు విశేష కృషి చేస్తున్నారని తరువాయి 2లో..

## ఘనంగా ముగిసిన చండీయాగం

- 23 నెలలుగా సాగిన మహారుద్రం
- వేదమంత్రోచ్ఛారణల మధ్య సంపూర్ణం
- పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్
- వేదపండితులకు దుశ్శాలువలు, సువర్ణ కంకణాలు



వార్త 2వ పేజీలో..

## పసిపిల్లలపై అత్యాచారాలకు పాల్పడితే ఉరిశిక్షే..

### రూపొందనున్న మార్గదర్శకాలు .. ఆర్డినెన్స్‌పై రాష్ట్రపతి సంతకం



న్యూఢిల్లీ: పసిపిల్లలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులకు ఇకపై ఉరిశిక్ష వేసేలా చట్టం రూపొందుతోంది. ఇకపై పసిపిల్లలపై అత్యాచారాలకు పాల్పడే దుర్మార్గులకు ఉరిశిక్ష వేసేందుకు రంగం సిద్ధమైంది. దేశంలో పసిపిల్లలపై జరిగే అత్యా చారాలకు ఉరి శిక్షను ఖరారు చేస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్‌పై రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ సోమవారం సాయంత్రం సంతకం చేశారు. దీంతో ఉరిశిక్ష వేసేందుకు మార్గదర్శకాలు రూపొందనున్నాయి.

## నీతివంతమైన పాలన అందించాం

- తెదేపా కార్యకర్తలపై వైకాపా దాడులు పెరిగాయి
- హింసాత్మక రాజకీయాలను నమ్మం
- మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

గుంటూరు: తెదేపా కార్యకలాపాలన్నీ ఇకపై గుంటూరులోని రాష్ట్ర కార్యాలయం నుంచే కొనసాగుతాయని ఆ పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. సోమవారం గుంటూరు కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు నేతలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త కార్యాలయం సిద్ధమయ్యేవరకు ఇక్కడి నుంచే కార్యకలాపాలు కొనసాగిస్తామని చెప్పారు. మళ్లీ మనపై బాధ్యతలు పెరిగాయని.. ఎన్నికల్లో 40 శాతం ఓట్లు వేసిన ప్రజలకోసం పనిచేయాల్సిన అవసరముందని నేతలు, కార్యకర్తలకు తరువాయి 2లో..



## బంగాళాఖాతంలో అల్పపీడనం

### 4 రోజులపాటు కోస్తాలో భారీ వర్షాలు

విశాఖపట్నం: ఈశాన్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనంతో కలిసి ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మంగళవారంలోపు ఇది మరింత బలపడి క్రమంగా వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

దక్షిణ ఛత్తీస్‌గఢ్, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో మరొక ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వివరించారు. వీటి ఫలితంగా కోస్తా జిల్లాలో కొన్నిచోట్ల భారీ వర్షాలుపడే అవకాశం ఉందని, మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న 4 రోజుల్లో కొన్నిచోట్ల తేలికపాటి, మోస్తరు వర్షాలు కురవచ్చన్నారు.

## కాలుష్యరహిత నగరాలుగా విశాఖ, విజయవాడ

- నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్
- పర్యావరణ శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్



న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు నగరాలను కాలుష్యరహితంగా తీర్చిదిద్దడానికి ఎంపిక చేసినట్టు పర్యావరణ శాఖ మంత్రి ప్రకాశ్ జవదేకర్ సోమవారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. దేశంలో తరువాయి 2లో..




## ఫీజుల నిర్ణయాధికారం కమిటీదే

### వసూలు చేసిన అధికమొత్తాన్ని తిరిగి ఇచ్చేయాలి

### సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరణ



హైదరాబాద్ : ఇంజినీరింగ్ ఫీజుల నిర్ణయాధికారం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రుసుముల నియంత్రణ కమిటీకే ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. వాసవి, శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల వ్యవహారంలో సోమవారం తీర్పు వెలువరించిన ధర్మాసనం.. కమిటీ ఎంత నిర్ణయిస్తే కళాశాలలు అంతే వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అధిక ఫీజులు వసూలు చేస్తున్నారంటూ వాసవి కళాశాల పేరెంట్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రభుత్వం పిటిషన్లు దాఖలు చేయగా.. జస్టిస్ అరుణ్ మిశ్రా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం సుదీర్ఘ వాదనల తర్వాత గత ఏప్రిల్ 10న తీర్పును రిజర్వ్ చేసింది.

సోమవారం జస్టిస్ నవీన్ తరువాయి 2లో..

## అన్నదాతను ఆదుకోండి

### రైతులకు బాకీలు చెల్లించలేదు .. విత్తనాలను అందుబాటులో ఉంచడం లేదు

### రైతులకు కష్టకాలం రానీయొద్దు .. జనసేన అధినేత పవన్‌కల్యాణ్



అమరావతి: రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. వారికి డబ్బును చెల్లించడంలో జాప్యం చేయడం దురదృష్టకరమని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. రైతుల సమస్యలు, పరిష్కార అంశాలపై సోమవారం మధ్యాహ్నం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. తొలకరి సమయంలో వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడుల కోసం రైతులు అప్పులు చేసే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకుండా.. రైతాంగానికి అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచకుండా వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పవన్ విమర్శించారు. కొందరు రైతు ప్రతినిధులు తనను కలిసినప్పుడు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన బాకీలు, విత్తనాల కోసం పడుతున్న తరువాయి 2లో..



# నవరత్న పథకాలు పేదలకు అందేలా చూడవల్సిన బాధ్యత అధికారులదే

## - పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్

సబ్బవరం : నవరత్న పథకాలు పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికార్లదే నని పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో ఉన్న మండల పరిషత్ సర్వసభ్య ఆఖరి సమావేశంలో ఎంపిపి, ఎంపిటిసిలకు ఆదివారం వీడ్కోలు పలికారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అధీప్‌రాజ్ పాల్గొని మాట్లాడుతూ సబ్బవరం మండలంలో గతప్రభుత్వ హయాంలో ప్రజలకు పూర్తిగా పథకాలు అందలేదని, దీని వల్ల ఎన్నికైన ఎంపిటిసిలు ప్రజలకు పూర్తి స్థాయిలో పథకాలు అందలేదని ప్రజలకున్యాయం చేయలేక పోయారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనా విధానాన్ని ఇప్పటికే అర్థం చేసుకుని ఉండాలని ప్రజలను అభివృద్ధిపథకాలు అందించాలన్నారు. ప్రజలు తమకు మేలు చేస్తామనే ఉద్దేశ్యంతో మా పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించారని వారి నమ్మకాన్ని వమ్ము చేయవద్దు అన్నారు. ప్రతీ శాఖలో పారదర్శకంగా చేస్తున్న ప్రతీ పనికి జవాబు దారీగా అధికార్లు ఉండాలన్నారు. చాలా పథకాలు ప్రజ లకు తెలియవని ప్రతి పథకంవివరాలు సంబంధిత కార్యాలయాల వద్ద ఫ్లెక్సీలతో ప్రదర్శించి వారికి చేరువ అయ్యేలా చూడాలని అధికార్లను ఆదేశించారు. త్వరలో పూర్తి స్థాయిలో అధికారులతో సమీక్షా సమా వేశం నిర్వహిస్తామన్నారు. ఎంపిపి గొర్లె ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ తన పదవీకాంలో ప్రజలకు చేతనైనంత సహాయం చేసాన న్నారు. అనంతరం ఎమ్మెల్యే అధీప్ రాజ్‌ను ఎంపిపి, ఎంపిటిసిలు అంతా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము, తుంపాల అప్పారావు, సబ్బవరపు ముత్యాలనాయుడుగొర్లె ఉమా మహేశ్వరరావు, కొటాన కోటయ్య, మళ్ల కోటేశ్వరరావు, ధనిమిరెడ్డి శ్రీను, మండల సముద్రం, వైసిపి కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి సోమవారం ఎమ్పిడీఓ కార్యాలయంలో గ్రీవెన్స్

### ప్రజా ఫిర్యాదులు ఏవివి.కుమార్ ఎమ్పిడీఓ



అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అదేశముల ప్రకారం గ్రీవేన్స్ ప్రజాపిర్యాదుల పరిష్కారము నిమిత్తము సంబంధించి (''స్పందన'') కార్యక్రమము ప్రతి సోమవారం అనంతతగిరి మండల ప్రజాపరిషత్ కార్యాలయము నందు ఉదయం 10:30నుండి మధ్యాహ్నం 1.00.గంట వరకు నిర్వహించబడునని. ఈ విషయమై మండలంలో గల ప్రజలు ఏమైనా సమస్యలుంటే ''స్పందన ''కార్యక్రమంలో ఫిర్యాదులు చేయవలసిందిగా అనంతగిరి ఎమ్పిడీఓ ఏవివి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు టైలు, బెల్టులు, గొడుగులు పంపిణీ



భీమునిపట్నం : టీచర్స్ హెల్ప్ గ్రూప్ వారు సోమవారం మరగడ సత్యనారాయణ ఆర్థిక సహాయం తో రౌతులపాలెం చెందిన సుమారు అరవై ఎనిమిది పెద విద్యార్థులకు టైలు, బెల్టులు, గొడుగులు అందజేశారు. ఈ సందర్భంగా టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు మంత్రి ప్రగడ సత్యబాపిరాజు మాట్లాడుతూ పేద పిల్లలకు ఈ రకమైన విరాళాలు ఉపయోగపడతాయని సమాజంలో సహాయం చేయాలని ఆలోచన కూడా వస్తుందని అన్నారు, ఈ కార్యక్రమం గౌరవ అధ్యక్షులు కంటుబోతు ముత్యాలరావు, సి.హెచ్.సింహాచలం, మరగడ అప్పారావు, ఉప్పాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంతో మేధాశక్తి



అనకాపల్లి : చదరంగం ఆటతో విద్యార్థులు తమ మేధాశక్తిని పెంపొందించుకోవచ్చునని వైసీపీ అనకాపల్లి పార్లమెంట్ నియోజక వర్గం పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. స్థానిక శ్రీరామ్ మిత్ర మండలి ఆద్వర్యంలో పట్టణంలో చిన్నవీధి కళ్యాణమండపంలో అనకాపల్లి నియోజవర్గ స్థాయి బాలబాలికల చదరంగం పోటీలు సోమవారం రత్నాకర్ ప్రారంభించారు. మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి దాడి వీరభద్రరావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈ పోటీలు ప్రారంభోత్సవం చేసిన రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్దులు తమ మేధాశక్తికి చదరంగం ఆటద్వారా పదును పెట్టవచ్చునన్నారు. సుమారు 46 మంది బాలబాలికలు పోటీలలో పాల్గొన్నారు. కాండ్రేగుల శ్రీరామ్, ఏపి కుమార్, కర్రి భరత్, కాండ్రేగుల సుబ్రమణ్యం, టి. సాగర్, ఉప్పల శ్రీరామ్, ఎస్. వికాస్, డి. గంగాధర్, రవి, డొక్కల మోహన్, ఏ. నరేంద్రం, ఎస్. సురేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్పందన కార్యక్రమంలో వినతుల స్వీకరణ

నర్సీపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమం నర్సీపట్నం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి నుండి వినతులు స్వీకరించారు. నర్సీపట్నం ఇందిరా మార్కెట్ సంవత్సరాల తరబడి పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, మార్కెట్‌లో రోడ్డు, డ్రైనేజీ, వీధి లైట్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదని, మార్కెట్ ఆసీలు ద్వారా ఆదాయం తీసుకుంటున్న మండల పరిషత్ గాని, పురపాలక సంఘం గానీ మార్కెట్‌పై దృష్టి పెట్టడం లేదంటూ, అధికారులు వెంటనే ఈ సమస్యలపై దృష్టి పెట్టాలని నర్సీపట్నం వాకర్స్ క్లబ్ సభ్యులు తహశీల్దార్ జి.సురేష్, ఎంపిడిఓ చినబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ స్పందన కార్యక్రమానికి ఈవోపిఆర్‌డి సిహెచ్.ప్రేమలీలా, మండలానికి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగలు అరెస్టు : 4 లక్షల ఆభరణాలు స్వాధీనం



విజయనగరం : వివిధ జిల్లాల్లో పలు చోరీలకు పాల్పడిన అంతజిల్లా దొంగలను జిల్లా పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం తాలాడ గ్రామానికి చెందిన కుప్పిలి సూర్యనారాయుణ, కుప్పిలి మురళీలు వివిధ చోరీకేసుల్లో నిందితులు జిల్లా పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సిసిఎస్ సిబ్బంది జూన్ 28వ తేదీన వారి కదలికలను గమనించి కందివలస గెడ్డ వద్ద మాటువేసి ఇద్దరిని పట్టుకున్నారు. ఇద్దరిని విచారించగా పూసపాటిరేగ పరిధిలోనిగరివిడి, పరిధిలోని, బుదరాయవలస, తెర్లాం తదితర మండలాల్లో పలుచోరీలు చేసిట్టు తెలిపారు. వీరినుంచి 4లక్షల విలువలగల బంగారు నగలు పూసపాటిరేగ పోలీసులు స్వాధీనపర్చు కున్నారు. గతంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం ఉభయగోదావరి జిలల్లాల్లో కూడా నేరాలు చేసినుట్ల తెలిపారు. వీరిపై పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా కేసు నమోదు అయింది. ఈ నిందితులపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్లు కూడా ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఈ కేసును సిసిఎస్ ఎస్ఐ సన్యాసిరావు, మహేష్, జగన్, శ్రీనివాసరావు, దాము తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీలు

భీమునిపట్నం : అల్లూరి సీతారామరాజు 123 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో సుమారు146 మంది విద్యార్థులు రాశారు ఈ పోటీలు ఆదర్శ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో స్థానిక పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్భహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదర్శ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ...

విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు జులై 4 1897వ సంవత్సరంలో అల్లూరి వెంకట రామరాజు, సూర్యనారాయ ణమ్మ దంపతులకు జన్మించారనీ తెలిపారు. అల్లూరి సీతారామ రాజు బాల్యం అంతా విశాఖ పట్నం లో ఉన్న ఏ.వి.ఎన్. కళాశాలలో జరిగిందని అన్నారు. భారతదేశాన్ని బ్రిటిష్ వారు పరిపాలించడం అప్పటికి బ్రిటిష్ వారిపై స్వాతంత్ర్య ఉద్యమం జరగడం ఎంతోమంది బ్రిటిష్ పాల కులకు వ్యతిరేకంగా వివిధ రకాల్లో పోరాటం చేశారని ఆయన. ఏ.వి.ఎన్. కళాశాలలో ఇంట ర్మీడియట్ చదువుతున్న రోజుల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకుని బ్రిటిష్ వారిపై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారని. అల్లూరి సీతా రామరాజు విల్లు విద్యలో నైపుణ్యం సంపాదించి బ్రిటిష్ వారికి కంటిమీద కునుకు లేకుండా చేసిన మహా యోధుడనీ, ఎంతోమంది స్వాతంత్ర్య పోరాటం చేసిన అల్లూరి సీతా రామ రాజు చేస్తున్న పోరాటం బ్రిటిష్ వారిని గడగడ లాడించిందనీ బ్రిటిష్ స్థావరాలను కూల గొట్టడం, పోలీస్ స్టేషన్ లను ముట్టడి చేయడం లాంటివల్ల జీర్ణించుకోలేక పోయారని. ఆయన 27 సంవత్సరాల అతి చిన్న వయసులో ఈనేలను విడిచి ఆయన జ్ఞాప కాలను ఉంచి వెళ్లారని తెలిపారు. ఇలాంటి మహానుభావుడు మన విశాఖపట్నం జిల్లా పాండ్రంగి గ్రామంలో జన్మించడం మన అదృష్ట మని గంటా నూకరాజు తెలియజే సారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్య క్రమంలో కె.ఎస్.ఆర్.కృష్ణారావు, పొలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు ఆధ్వర్యంలో భీమిలీ లో వున్న సమస్యలపై సోమ వారం గ్రీవెన్స్ లో భీమిలి జోనల్ కమీషనర్ సి.హెచ్. గోవిందరావు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ భీమిలిలో ఉన్న ఎన్. టి.ఆర్. మినీ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ వాకింగ్ చేయుటకు ఉన్న వాకింగ్ ట్రాక్ సరిగా లేక ఇబ్బంది పడుచున్నారనీ దీనిని పునరుద్ధరించి వాకర్స్ కి అందుబాటులోకి తేవాలని కోరారు. అదే విధంగా స్టేడియంలో లైటింగ్ సమస్య ఎక్కువగా ఉందనీ చీకటిపడితే చాలు లోపలికి వెళ్లాలంటే భయంగా ఉందనీ, స్టేడియం అంతా రాళ్ల తో పూర్తిగా నిండి ఉందనీ, వర్షం పడితే చిందరవందరగా తయారవుతుందనీ దీనిపై ప్రత్యేకమైన దృష్టిపెట్టి సమస్యను పరిష్కరించాలని అన్నారు. డీవిజన్ లో ఉన్న స్మశాన వాటికలో తుప్పలు, మట్టి కుప్పలు విపరీతంగా పెరిగి చాలా ఇబ్బందిగా ఉందనీ, హిందూ సాంప్రదాయం ప్రకారం శ్మశాన వాటికలోకి వెళ్లేవారు కాళ్ళు చేతులు కడుగుకొనుటకు నీటి వసతి లేదని దయచేసి అవసరమైనంతవరకి బోర్ వెల్ వేయించి అదేవిధంగా మౌలిక సదుపాయాలు కల్పించవలసినదిగా కోరారు.భీమునిపట్నం డివిజన్ లో ఉన్న వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందనీ. తమసిబ్బందితో అవసరమున్న వరకు వార్డులో పర్యటించి నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతంలో మంచినీటిని ట్యాంక్ ల ద్వారా పంపిణి చేసి సమస్యను పరిష్కరించవలసినదిగా ఆ వినతిపత్రం లో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కంచెర్ల కామేష్, కొక్కిరి అప్పన్న, అప్పీకొండ నూకరాజు, కె.ఎస్.ఆర్. కృష్ణారావు, ఊళ్ళ దుర్గారావు, రాజగిరి రమణ, గండిబోయిన పొలిరాజు, నమ్మి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## జీఎస్టీ అమలుతో 14 రాష్ట్రాల ఆదాయం పెరిగింది

ఉన్న దేశాలకే వీలవుతుందన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం జీఎస్టీ తర్వాత రెండేళ్లు పేరుతో ఓ బ్లాగ్ రాశారు. మోదీ ప్రభుత్వం నుంచి వైదొలగిన తర్వాత ఆయన చేసిన తొలి బ్లాగ్ ఇదే కావడం విశేషం. ఎగ్జిట్ పోల్స్ సందర్భంగా మోదీ నాయకత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టనున్నారని చివరిసారిగా తన బ్లాగ్‌లో రాశారు. జైట్లీ ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలోనే జీఎస్టీ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందే.

అత్యధిక సంఖ్యలో పేదలు ఉన్న దేశంలో ఒకే శ్లాబు పన్నును అమలు చేయడం సమంజసం కాదన్నారు. హవాయి చెప్పులు, మెర్సిడెస్ కార్లను ఒకే గాటిన కట్టలేమన్నారు. సిన్ గూడ్స్, సౌకర్యవంతమైన వస్తువులు మినహా దాదాపు మిగతా వాటన్నింటినీ 28శాతం శ్లాబు నుంచి తొలగించారన్నారు. ప్రత్యక్ష పన్ను విధానం పురోగమన దిశగా తీసుకెళితే.. పరోక్ష పన్నులతో తిరోగమన దిశలో వెళ్తామన్నారు. రాబడి పెరిగిన కొద్దీ పన్ను ఆదాయం పెరుగుతుందన్నారు. జీఎస్టీ అమలుకు ముందు పేద, ధనిక తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు ఒకే విధంగా పన్ను చెల్లించేవారన్నారు. ప్రత్యక్ష పన్నుల విధానం అమలులోకి వచ్చిన తరవాత ద్రవ్యోల్బణం మందగించిందని.. సామాన్య ప్రజలు వాడుకునే వస్తువులపై పన్నులు తగ్గాయన్నారు. దాదాపు 14 రాష్ట్రాల ఆదాయం అంతకు ముందు కంటే పెరిగిందని తెలిపారు.

## శాంతి భద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించం

పోలీసు యంత్రాంగ సేవలను కొనియాడారు. స్పందన కార్యక్రమం పేరుతో ప్రతి ఎస్పీ, సీపీ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని డీజీపీ పేర్కొన్నారు. వచ్చే రోజుల్లో స్పందన కార్యక్రమాన్ని మరింతగా ప్రజలకు చేరువ చేస్తామని అన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని డీజీపీ స్పష్టం చేశారు. టీడీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు భద్రత తగ్గించలేదని తెలిపారు. నిబంధనల ప్రకారం ఎంత సెక్యూరిటీ ఇవ్వాలో అంతకంటే ఎక్కువగానే ఇచ్చామని డీజీపీ చెప్పారు. ప్రత్యేక హోదా ఉద్యమ కేసుల మాఫీకి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నట్లు తెలిపారు. కాగా వైఎస్సార్ సీపీ, టీడీపీ నుంచి ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారని, వ్యక్తిగత వివాదాలను కూడా కొంతమంది రాజకీయ ముద్ర వేస్తున్నారని ఆయన అన్నారు.

## నీతివంతమైన పాలన అందించాం

ఆయన సూచించారు. అధికారంలో ఉన్నపుడు నీతివంతమైన పాలన అందించామన్నారు. తెదేపాపై నమ్మకంతో రాజధాని నిర్మాణం కోసం ప్రజలు 33వేల ఎకరాల భూమి ఇచ్చారని చెప్పారు. 37ఏళ్ల పాటు పార్టీ జెండా మోసింది కార్యకర్తలేనని.. కొన్ని కష్టాలు వచ్చినా పార్టీతోనే ఉన్నారని కొనియాడారు.

హింసాత్మక రాజకీయాలను నమ్మం

వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత తెదేపా కార్యకర్తలపై దాడులు పెరిగాయని.. ఆరుగురు కార్యకర్తలు చనిపోయారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్తకు అండగా ఉండి కాపాడుకుంటామని.. అవసరమైతే ఆ గ్రామంలో తాను ఉంటానని భరోసా ఇచ్చారు. తెదేపాకు హింసాత్మక రాజకీయాలపై నమ్మకం లేదన్నారు. వారంలో నాలుగురోజుల పాటు కార్యాలయంలోనే నేతలు, కార్యకర్తలకు చంద్రబాబు అందుబాటులో ఉండనున్నారు.

## కాలుష్యరహిత నగరాలుగా విశాఖ, విజయవాడ

కాలుష్యం బారిన పడిన నగరాలను కాలుష్యరహితంగా మార్చేందుకు నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. 2011-2015 మధ్య కాలంలో దేశంలోని వివిధ నగరాల్లో వ్యాపించిన గాలి నాణ్యతకు సంబంధించిన డేటా ప్రతిపాదికన, ప్రపంచ బ్యాంక్ నివేదిక ఆధారంగా దేశంలోని 102 నగరాలు కాలుష్యం బారినపడినట్టు గుర్తించడం జరిగిందన్నారు. ఆ నగరాల జాబితాలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నగరాల్లో కాలుష్యాన్ని అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన కార్యచరణ పథకాలను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆమోదించినట్టు చెప్పారు.

విశాఖ, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరుతోపాటు దేశంలోని 10 లక్షల జనాభా మించిన 28 నగరాల్లో వాయు కాలుష్యాన్ని అరికట్టి, పరిశుభ్రమైన గాలిని అందించేందుకు.. ఈ ఏడాది ప్రతి నగరానికి 10 కోట్ల రూపాయలను తమ మంత్రిత్వ శాఖ మంజూరు చేసిందని తెలిపారు. అంతేకాకుండా కాలుష్యాన్ని అరికట్టేందుకు చేపట్టే చర్యలను ఆయన వివరించారు. కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, యంత్ర పరికరాలను వినియోగించి వీధులను శుభ్రపరచడం, వాటర్ స్ప్రింక్లర్స్ వినియోగం, వాతావరణంలో గాలి నాణ్యతను పర్యవేక్షించేందుకు మానిటరింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు పెంపకం చేపడతామని తెలిపారు.

## ఫీజుల నిర్ణయాధికారం కమిటీదే

సిన్హా ఈ తీర్పును చదివి వినిపించారు. వాసవి కళాశాలల ఫీజుల విషయంలో రాష్ట్ర హైకోర్టు పరిధి దాటి వ్యవహరించిందని అభిప్రాయపడ్డ సర్వోన్నత న్యాయస్థానం.. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కనపెట్టింది. వాసవి కళాశాల ఫీజులను టీఏఎఫ్ఆర్సీ రూ.85 వేలుగా నిర్ణయించగా.. కమిటీ నిర్ణయంపై వాసవి యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. విచారణలో ఫీజుపై సమీక్షించిన కమిటీ రూ.97 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనిపై కళాశాల యాజమాన్యం ప్రతిపాదించిన రూ.లక్షా 60 వేల ఫీజుగా నిర్ణయిస్తూ హైకోర్టు తీర్పును వెలువరించింది. దీంతో పేరెంట్స్ అసోసియేషన్, తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించి తమ వాదనలను వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం తల్లిదండ్రులు, తెలంగాణ ప్రభుత్వం వాదనలకు మద్దతుగా తీర్పునిచ్చింది. ఇప్పటికే అధిక ఫీజులు చెల్లించిన విద్యార్థులకు వారు చెల్లించిన అధిక మొత్తాన్ని తిరిగి ఇవ్వాలని మార్గదర్శకాలను ఇచ్చింది. ఫీజుల నిర్ణయాధికారం కమిటీదేనని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## అన్నదాతను ఆదుకోండి

బాధలను వివరించారని ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు చెల్లించాల్సిన మొత్తాలను తక్షణం విడుదల చేసి, తగినన్ని విత్తనాలను అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని పవన్ కోరారు.

ఇప్పటివరకు మొత్తం రూ.610.86 కోట్లు ధాన్యం కొనుగోలు కింద రైతులకు చెల్లించాల్సి ఉందని పవన్ తెలిపారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే రూ. 240 కోట్లు ఉండగా.. తూర్పుగోదావరి జిల్లాలో రూ.176 కోట్లు, కృష్ణా జిల్లాలో రూ.94 కోట్లు ప్రభుత్వం బాకీ పడిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో రైతులు సైతం విత్తనాల కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. విత్తనాల కోసం అర్ధరాత్రి వరకూ క్యూలో నిలబడినా దొరుకుతాయో లేదో అనే పరిస్థితి నెలకొనడంతో రైతాంగం ఆందోళన చెందుతోందన్నారు. అనంతపురం జిల్లాలో ఈ ఏడాది 4.96 లక్షల హెక్టార్లలో వేరుశెనగ సాగు చేయాల్సి ఉండగా.. 3లక్షల క్వింటాళ్ల విత్తనం అవసరమని అంచనా ఉందన్నారు. కానీ.. అక్కడ కేవలం 1.8 లక్షల క్వింటాళ్లు మాత్రమే వేరుశెనగ విత్తనాలు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే చోట విత్తనం దొరకడం లేదని.. బయట వ్యాపారుల గోదాముల్లో ప్రభుత్వ సంచుల్లోనే వేరుశనగ విత్తనం దొరుకుతోందని రైతులు చెబుతున్నారంటే.. లోపం ఎక్కడుందో ప్రభుత్వమే చెప్పాలన్నారు. ఉత్తరాంధ్రలో వరి పంటకు అవసరమైన విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమీక్షించి చర్యలు తీసుకోవాలని.. రైతులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేయాలని కోరారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయకుండా పొలంలో ప్రశాంతంగా వ్యవసాయం చేసుకొనే పరిస్థితి కల్పించాలని ప్రభుత్వానికి జనసేనాని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ముగిసిన చండీయాగం

తాడేపల్లి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఆశిస్తూ నిర్వహించిన శ్రీ మహారుద్రసహిత ద్విసహస్ర చండీయాగం నేటితో పరిసమాప్తమైంది. తాడేపల్లిలో 23 మాసాలుగా కొనసాగుతున్న యాగం పూర్ణాహుతితో సంపూర్ణమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరయ్యారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆయన చేతుల మీదుగా పూర్ణాహుతి జరిగింది. ఈ సందర్భంగా పండితులు సీఎం జగన్‌కు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి పండితులకు శాలువా కప్పి, కంకణం తొడిగి సత్కరించారు.

కాగా 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయదుందుభి మోగించాలని, ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని 2017 జూలై 29 నుంచి 2019 జూన్ 29 వరకు ఈ చండీయాగాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రుద్రయాగ దీక్ష పరిపూర్ణమైన సందర్భంగా సోమవారం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది.

## ఘనంగా విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకలు
## రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ



అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండల కేంద్రంలో వైఎస్సార్ సీపీ డుంబ్రిగుడ మండల కార్యదర్శి కమ్మిడి విజయదశమి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని డుంబ్రిగుడ మండల కేంద్రంలో గల పి.హెచ్.సిలో రోగులకు రొట్టెలు, పాలు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైసీపీ సోషల్ మీడియా ఆర్గనైజర్ వంతాల గురు నాయుడు మరియు మండ్యగురు బాలరాజు, సూర్యప్రకాష్, నవసూర్య, సురేంద్ర, సుమన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తులకు ఆహ్వానం

రోలుగుంటః మండలంలో అర్హులైన అభ్యర్థులు గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ గౌరీశంకర్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో ఇంటర్, గిరిజన పల్లెలకు టెన్త్ విద్యార్హతగా నిర్ణయించారన్నారు. రోస్టర్ ప్రకారం నియామకాలు జరుగుతాయని చెప్పారు. అర్హులైన వారు వచ్చే నెల 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# అన్ని దానాల కన్నా రక్త దానం మిన్న

విశాఖ సిటీ: అన్ని దానాలు కన్నా రక్తదానం ఎంతో ఘనమైనదని మై క్యూర్ ఆసుపత్రి క్లస్టర్ హెడ్ డాక్టర్. పద్మజ పేర్కొన్నారు. సోమవారం డాక్టర్స్ డే సందర్భంగా మై క్యూర్ ఆసుపత్రి లో లైఫ్ బ్లడ్ బ్యాంక్, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్త కొరత వలన ఎందరో ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని కాబట్టి రక్త కొరతను అధిగమించి ప్రాణాలను నిలబెట్టే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఆర్ ఎం పి వైద్యుల విశాఖ జోనల్ ప్రెసిడెంట్ జోషి మాట్లాడుతూ సమ సంఘం తరపున ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరానికి కేజీహెచ్ సూపరింటెండెంట్ అర్జున్‌అర్జున ను,



వైయస్సార్ సిపి నాయకులు అన్నపరెడ్డి ను ఆహ్వానించామ న్నారు. ఈ కార్యక్రమంలో లో ఆర్ఎంపీ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు గోపాల్ రావు, లోగీశ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిజిటల్ ఇండియా వారోత్సవాలు



నర్సీపట్నంః నర్సీపట్నం ప్రధాన తపాలా కార్యాలయంలో సోమవారం డిజిటల్ ఇండియా వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. మేళా నిర్వహించి తపాలా సేవల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. నర్సీపట్నం పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పోస్టుమాస్టర్ ఎల్‌బి.మహదేవ్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా సాంకేతిక రంగ ఫలాలను ప్రజలకు చేరువ చేయడానికి కేంద్ర ప్రభుత్వం డిజిటల్ ఇండియా పథకాన్ని ప్రారంభిందని, పోస్టుఫీసుల్లో అన్ని కార్యకలాపాలు డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా పోస్టు చెల్లింపులు చేపట్టామని, ఐపిపిబి యాప్ ద్వారా ఖాతాదారులకు సులువుగా ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహించవచ్చునన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు బ్రాంచి పోస్టాఫీలోని దర్పణ్ టెక్నాలజీ ద్వారా సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు తెరిచే సదుపాయం కల్పించారన్నారు. ఆధార్ కార్డు నమోదు, సవరణ, సవీకరణ సదుపాయాన్ని నర్సీపట్నం ప్రధాన తపాలా కార్యాలయంలో కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కరించాలి



రావికమతంః రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ రొచ్చుపను గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కె.గోవిందరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ రొచ్చుపను గ్రామంలో 30 గిరిజన కుటుంబాలు ఉన్నాయన్నారు. వీరికి వాటర్ ట్యాంక్ ద్వారా నీరు సరఫరా చేస్తున్నారని, బోరు నుంచి ట్యాంకుకు వెళ్లేదారిలో పైపులు శిథిల కావడంతో డ్రైనేజీ వద్ద మురుగునీరు ట్యాంకులోకి వెళ్లి మంచినీరు కలుషితం అవుతుందన్నారు. ట్యాంకులో నీరు కలుషితమై కొళాయిల వచ్చే నీరు దుర్వాసన కూడా వస్తుందన్నారు. దీని వల్ల అనేక మంది రోగాలకు బారిన పడుతున్నారని చెప్పారు. ఈ ట్యాంక్‌కు ఒక ఏడాది నుండి క్లోరినేషన్ చేయలేదన్నారు. ట్యాంకు కూడా శిథిలావస్థకు చేరిందన్నారు. అదే విధంగా దీని దగ్గరలో బివిఆర్ గ్రానైట్ క్వారీ ఉండేదని, అప్పట్లో బాంబ్ బ్లాస్టింగ్ వలన ఈ ట్యాంకు బీటలు వారిందన్నారు. అందువలనే ట్యాంకు పై భాగంలో నీరు నిల్వ ఉండటం లేదన్నారు. స్థానిక సెక్రటరీ నిర్లక్ష్యం వలన రెండు మీటర్ల దూరంలో ఉన్న గంగంపేట గ్రామానికి వెళ్లి మహిళలు నీటిని తెచ్చుకుంటున్నారన్నారు. వెంటనే పైపులైన్లను మరమ్మత్తులు చేసి ట్యాంకును శుభ్రం చేసి మంచినీటి సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రొచ్చుపను గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యుజిడి కార్మికులకు జీతాలిప్పిస్తా
## జివిఎంసి కమిషనర్ సృజన



విశాఖ సిటీః అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికుల సమ్మె నాల్గవ రోజుకు చేరుకున్న తరుణంలో సోమవారం యుజిడి కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో వెళ్లి జివిఎంసి కమిషనర్‌ను కలిసి తమ గోడు విన్నవించుకున్నారు.

రెండు నెలల నుండి జీతాలు అందని కార్మికులకు వెంటనే జీతాలు ఇప్పిస్తానని మరియు కార్మికులకు జీతం నుండి రూ. 2,000 నుండి రూ. 2,000 తగ్గించి ఇచ్చిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని సదరు బాధిత కార్మికులకు పూర్తి జీతం ఇప్పించే బాధ్యత తనదని కమిషనర్ సృజన యుజిడి కార్మికులకు హామీ ఇచ్చారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్మికులు పెట్టుకున్న సొసైటీ ద్వారా జీతాలు ఇచ్చేందుకు తగు ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు యుజిడి కార్మికులు సమ్మె విరమించి తక్షణమే విధులకు హాజరౌతున్నట్లు మునిసిపల్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి. సుబ్బారావు తెలిపారు. తమ సమస్యలపై వెంటనే స్పందించినందుకు కమిషనర్ సృజనకు జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ (సిఐటియు) కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పి. వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి టి. నూకరాజు, ఇ. ఆదినారాయణ, ఎం. ఈశ్వరరావు, సన్నిబాబు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కార్మికులు పాల్గొన్నారు.

# 5 ఏళ్లలో దశలవారీగా ఇరిగేషన్ పనులు



చోడవరంః రాబోయే ఐదేళ్ళలో దశలవారీగా ఇరిగేషన్ పనులు చేపట్టి నియోజకవర్గాన్ని సస్య శ్యామలంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరంలోని వై.సి.పి కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి ప్రాజెక్టులపై మండలాల వారీగా సమీక్షించారు. సుజల స్రవంతి ద్వారా నియోజక వర్గంలోని 55 వేల ఎకరాల పంటసాగుకు నీరందించేందుకు చర్యలు తీసుకోనున్నారన్నారు. ముఖ్యంగా కొమరవోలు ఆవ, లక్ష్మిపురం లక్ష్మిదేవి చెరువు సామర్థ్యం పెరిగేలా ప్రాజెక్టు పనులు చేపట్టనున్నామన్నారు. అలాగే ఉత్తరాంధ్రా సుజల స్రవంతి పథకం పనులలో భాగంగా పంగిడి గ్రామంకు విఘాతం ఏర్పడే అవకాశం ఉందని, దీనికి గ్రామస్తులు నష్టపోకుండా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డితో మాట్లాడి ల్యాండ్ అక్విజేషన్ ద్వారా ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వడంతో పాటు, వారికి ఆర్ఎన్ ఆర్ ప్యాకేజీ ద్వారా స్థలాలు కేటాయించి అన్ని వసతులతో మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామన్నారు.

**చెరువు ఆక్రమణలు**

***తొలగింపునకు చర్యలు***

పట్టణంలోని బానయ్య కోనేరు, తామర చెరువు, యడ్లవీధి ఎర్ర చెరువుల తదితర చెరువుల ఆక్రమణలపై ఇరిగేషన్ అధికారులు ఎమ్మెల్యే ధర్మశ్రీ దృష్టికి తీసుకురాగా, ఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించి నివేధిక ఇవ్వాలని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి ఆక్రమణలు తొలగించే పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తిరుపతిరావు, మళ్ళిఖార్జునరావు, రమణ, ఉషారాణి, సుశీల, జనార్ధన్‌తో పాటు రిటైర్డు తహసీల్దారు వై.సి.పి నాయకులు పెంటకోట అప్పలనాయుడు, పల్లా నర్సింగరావు, బండారు సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఓ & ఎం/18-19/244**

1. నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వద్ద ఎవమ్‌వైఎస్ విభాగపు 09 నెం.లు మొబైల్ చీల్డ్ వాటర్ ప్లాంట్లు & 04 నెం.లు మొబైల్ కూల్ ఎయిర్ ప్లాంట్ల కార్యచరణ మరియు నిర్వహణ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,06,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ప్రి-బిడ్డు సమావేశం: ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 02 జూలై 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయనగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 13 జూలై 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**డిజిఎమ్ (ఆర్‌పి)**

**davp 10702/11/0075/1920**


## కళాశాలకు చేరిన రెండో విడత పుస్తకాలు

యలమంచిలి రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు పంపిణీ చేసేందుకు పాఠ్య పుస్తకాలు పూర్తి స్థాయిలో సిద్ధమయ్యాయి. తమ కళాశాలకు రెండో విడత పాఠ్య పుస్తకాలు చేరినట్లు ప్రిన్సిపాల్ వినోద్‌బాబు తెలిపారు. గతంలో 40 శాతం పుస్తకాలు కళాశాలకు చేరిన సంగతి తెలిసిందే.

# ఎండుతున్న చెరువులు కుంగుతున్న రైతులు

మాకవరపాలెంః ఇటీవల కురిసిన వర్షానికి రైతులు ఆశలతో నారుమళ్లు పోసి పొలాన్ని దుక్కుదున్నారు. అయితే మండలంలోని ఏ చెరువులోనూ చుక్కనీరు లేని పరిస్థితి నెలకొంది. వర్షాలు కురవకపోవడం, చెరువుల్లో చుక్క నీరు లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నాఉ. ఈ వారంలోనూనా సక్రమంగా వర్షాలు కురవాలని పంటలు పండాలని రైతులు కోరుతున్నారు.

# 'స్పందన' సద్వినియోగం చేసుకోవాలి

**తహశీల్దార్ లక్ష్మణప్రసాద్**



నాతవరంః ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాతవరం తహశీల్దార్ సిహెచ్.లక్ష్మణప్రసాద్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతీ సోమవారం విధిగా మండల స్థాయి అధికారులు హాజరు కావాలని చెప్పారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన వినతులను పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాస్, ఎంఇఒ అమృతకుమార్, హౌసింగ్ సుబ్రహ్మణ్యం, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ, వైద్యాధికారి ప్రసన్న, విద్యుత్‌శాఖ ఇంజనీర్ చంద్రశేఖర్, వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి



డాబా గార్డెన్స్: అక్రమంగా నిలుపుదల చేసిన శ్రీ వంశిక ృష్ణ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ పోర్టు స్టీవార్డ్, మోటర్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ శ్రీ వంశిక ృష్ణ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో గత 15 సంవత్సరాల నుంచి సుమారు 150 మంది పని చేస్తున్నామన్నారు. 2014 నుంచి కార్మికుల దగ్గరనుంచి పీఎఫ్ కట్ చేసి యాజమాన్యం పిఎఫ్ ఆఫీస్‌లో జమ చేయడం లేదన్నారు. అనేక దఫాలు యాజమాన్యం కడతామని అంగీకరించినా నేటికి పిఎఫ్ ఆఫీస్ లో కట్ చేసిన అమౌంట్ జమ చేయకపోగా, ఈ అన్యాయం పై ప్రశ్నించినందుకు తమను విధుల నుంచి తొలగించారని వారు ఆరోపించారు. ప్రస్తుతం వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడిగా ఉన్న వంశిక ృష్ణ శ్రీనివాస్ ఏ అధికారినయినా మేనేజ్ చేస్తాం అనే ఆలోచనలో ఉన్నారని వారు ఆరోపించారు. సమస్యను జటిలం చేయకుండా వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ముఖ్యమంత్రి జగన్ వద్దకు ఈ సమస్యను తీసుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ యూనియన్ కోశాధికారి రాము, కమిటీ సభ్యులు రమణ, సాంబశివరావు, శ్రీను, అప్పారావు, రమేష్, శివ, నారాయణ, గురువులు, కనకరాజు, కార్మికులు పాల్గొన్నారు.

# ఫ్యాక్టరీ యండీ విక్టర్ రాజును అభినందించిన కార్మిక యూనియన్ నాయకులు

చోడవరంః ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాల తరపున సౌత్ ఇండియన్ షుగర్ కేన్ అండ్ షుగర్ టెక్నాలజిస్ట్ అసోసియేషన్ (సిస్టా) ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ కె.ఆర్.విక్టర్ రాజును షుగర్ ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు సోమవారం అభినందించారు. దక్షిణ భారత దేశం తరపున ఫ్యాక్టరీ ఎండి విక్టర్ రాజుకు ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం ఆనందంగా ఉందని, ఫ్యాక్టరీ అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.నాయుడు, చల్లపల్లి బాబ్జి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధస్వామి రథోత్సవం పోస్టరు ఆవిష్కరణ

## 4 నుంచి 14 వరకు రథోత్సవం

చోడవరంః పట్టణంలోని బోల్లవీధి (ఇంద్రజ్యుమ్నం) రామాలయం వద్ద ఈ నెల 4 గురువారం నుంచి 14 ఆదివారం వరకు జరిగే జగన్నాధస్వామి రథోత్సవం పోస్టరును స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సోమవారం ఆవిష్కరించారు.

కేశవ స్వామి ఆలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుదర్శన రామకృష్ణమాచార్యులు, సుదర్శన సీతారాచార్యులు, స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ తగ్గించాలి

**ఎమ్మెల్యేకు గ్రామస్తుల వినతి**



చోడవరంః పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణను 120 అడుగుల నుంచి 100 అడుగులకు తగ్గించాలని పట్టణంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఇంటి యజమానులు, వ్యాపారులు ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీని కోరారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం వలన చాలా వరకు నష్టపోతున్నామని తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరగా, ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని భరోషా ఇచ్చారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

చోడవరంః పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో సోమవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మ-తి చెందినట్లు చోడవరం ఎస్.ఐ. ఎస్.ఎ.మునాఫ్ తెలిపారు. మృతి చెందిన వ్యక్తి గత కొద్ది రోజుల నుంచి పట్టణంలోనే పలు ప్రాంతాలలో బిక్షం ఎత్తుకుంటున్నాడని, విలువైన మధ్యం తాగుతూ కనిపించేవాడని స్థానికులు తెలిపారన్నారు. తెలుపురంగులో ఉన్న ఇతను సుమారు 45 నుంచి 50 ఏళ్ళు ఉండవచ్చుని, గులాభి రంగు షర్టు, నలుపురంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, చూడటానికి బాగా కలిగిన కుటుంబం నుంచి వచ్చినవాడిలా ఉన్నాడని వివరించారు. ఆచూకి లభించకపోవడంతో చోడవరం మార్చురీలో ఉంచామని, మృతుని సంబంధీకులు ఉంటే వెంటనే చోడవరం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా పల్లంటి ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వార్షికోత్సవం



డాబాగార్డెన్స్: ఆదిలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ 14 వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం చిన్న వాల్తేరు లోని లిల్లీ వైట్స్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సెంచూరియన్ యూనివర్సిటీ ఉపకులపతి జిఎస్ఎన్. రాజు మాట్లాడుతూ ఈ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని పేర్కొన్నారు. చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ పీవీఆర్కే. రావు మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్ట్ ను సామాజిక సంక్షేమం, కల్చరల్ ,విద్య తదితర రంగాలలో విస్తరించా నన్నారు. ప్రతి ఒక్కరు సమాజ సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన జాతీయస్థాయి కవితల పోటీ విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిల్లీ వైట్స్ క్లబ్ అధ్యక్షుడు ధర్మాన రామక ృష్ణారావు, హరికుమార్, శేకర్ మంత్రి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

సంపాదకీయం

## అంతరిక్ష రక్షణ విధానం

అంతరిక్షంలో పరిశోధనశాలను నిర్మించతలపెట్టడం శాస్త్ర సాంకేతికరంగంలో భారత్ సాధిస్తున్న అభివృద్ధికి మరో సంకేతం. చంద్రుడి మీద పరిశోధనకు చంద్రయాన్-2 పథకాన్ని చేపట్టినట్టు, రోదసిలోకి భారతీయలను పంపేందుకు గగన్‌యాన్ పథకాన్ని చేపట్టినట్టు ఇస్రో మరుసటిరోజే అంతర్జాతీయ పరిశోధనశాలను నిర్మిస్తున్నట్టు వెల్లడించి సంచలనం సృష్టించింది. 2030 నాటికి ఈ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని భారత్ భావిస్తున్నది. భారత్ ఇతరదేశాల పొత్తులేకుండా సొంతంగా ఈ అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించతలపెట్టడం కూడా విశేషమే. ఇప్ప టివరకు అమెరికా, రష్యా, చైనా దేశాలు మాత్రమే సొంత అంతరిక్ష కేంద్రాలను నిర్మించుకున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో ఈ మూడు పెద్ద దేశాలతో పాటు కెనెడా, జపాన్ తదితర దేశాలు భాగస్వాములుగా ఉన్నాయి. ఎంతోమంది శాస్త్రవేత్తలు ఐఎస్-ఎస్‌కు వెళ్లి అక్కడ పరిశోధనలు సాగించుకొని తిరిగివచ్చారు. మొదట భారతీయ శాస్త్రవేత్తలు రష్యా సహకారంతో ఐఎస్ఎస్‌కు వెళ్లి శిక్షణ పొందుతారు. ఆ తర్వాత మన సొంత అంతరిక్ష కేంద్రం సిద్ధం కాగానే అం దులో ప్రయోగాలు సాగిస్తారు. కొన్ని పరిశోధనలను భార రహిత స్థితిలో సాగించవలసి ఉంటుంది. ఔషధరంగంతో పాటు, ఖగోళ జీవశాస్త్రం, అనేక ఖగోళం, అంతరిక్షం, భౌతిక ధర్మాల పరిశీలన, వాతావరణం వంటి పలురంగాల్లో పరిశోధనలకు ఈ అంతర్జాతీయ పరిశోధనాశాల ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. భారత్ నిర్మించతలపెట్టేది మిగతా దేశాల మాదిరిగా భారీ పరిశోధనాశాల కాదు. అయినప్పటికీ మనకంటూ సొంత పరిశోధనశాల నిర్మించుకోవడమే గొప్పతనం. భారత్ ఆర్థికశక్తిగా ఎదుగుతున్న నేపథ్యంలో తన ప్రయోజనాల పరిరక్షణ కోసం భద్రతా ఏర్పాట్లు చేసుకోకతప్పదు. పొరుగునే ఉన్న చైనాను దృష్టిలో పెట్టుకొని భారత్ యుద్ధ వ్యూహాలను రూపొందించుకోవలసి వస్తున్నది. అంతరిక్షాన్ని యుద్ధానికి వేదికగా కాకుండా శాంతియుత అవసరాల కోసమే వాడుకోవాల నేది భారత్ సాంప్రదాయ విధానం. కానీ అంతర్జాతీయరంగంలో వచ్చిన మార్పుల వల్ల భారత్ కూడా ఈ దిశగా అడుగులు వేయక తప్పడంలేదు. అంతర్జాతీయ రంగంలో చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకునే పరిస్థితి లేదు. బలమైన రాజ్యాల మాటే చెల్లుబాటు అవుతున్నది. ఈ నేపథ్యంలో భారత్ ప్రపంచ శాంతికోసం తన వంతు ప్రయత్నాలను కూడా కొనసాగించాలె. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలోనే నెహ్రూ దార్శనికతతో పలు వైజ్ఞానిక రంగాల పరిశోధనల కు పునాది వేశారు. అణు శక్తి మొదలుకొని అంతరిక్ష శోధన వరకు భారత్ ఇవాళ ఈ దశలో ఉండటానికి ఆ పునాదులే కారణం. స్వాతం త్ర్యం వచ్చి 75 ఏండ్లవుతున్న సందర్భంగా గగన్‌యా న్ పథకం పేర 2022లో రోదసిలోకి భారతీయులను పంపాలని ఇస్రో నిర్ణయించడం సముచితంగా ఉన్నది. గగన్‌యాన్ పథకంలో భాగంగా మన శాస్త్రవేత్తలు వారం పదిరోజులు మాత్రమే గగనయానం చేసినా అది మనదేశ వైజ్ఞానిక రంగ చరిత్రలో మైలురాయి అవుతుం ది. భూ కక్ష్య లో పరిశోధనశాలను నిర్మించుకోవ డం కూడా ఈ గగన్‌యాన్ పథకానికి కొనసాగింపే. చంద్రయా న్-2, గగన్‌యాన్ రెండూ దేశం చేపట్టబోయే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులే. చంద్రుడి దక్షిణ ధ్రువం మీద పరిశోధనలను ఇప్పటివరకు ఏ దేశమూ చేయలేదు. భారత్ స్వయంగా చంద్రుడి తలం మీద తిరుగాడే పరికరాన్ని (రోవర్) దింపి పరిశోధనలు సాగించనుంది. ఇది మన దేశమే సొం తంగా చేపట్టబోయే ప్రాజెక్టు. వచ్చే నెల 15వ తేదీననే మన అంతరిక్ష నౌక చం ద్రుడి వైపుగా ప్రయాణం సాగించబోతున్నది. భవిష్యత్తులో చంద్రుడి మీద స్థావరాలను నెలకొల్పడం, అక్క డి వనరులను ఉపయోగించుకోవడం కోసం పెద్ద దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. అందువల్ల చంద్రయాన్-2 ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ప్రయోజనాలున్నాయి. అంతరిక్షాన్ని ఆసరాగా చేసుకొని యుద్ధాన్ని ఎట్లా సాగించాలనే వ్యూహాలను రూపొందించడానికి డిఫెన్స్ స్పేస్ రిసెర్చి ఏజెన్సీ (డీఎస్ఆర్‌ఓ) ఏర్పాటుకు భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఇటీవలే ఆమోదం తెలిపింది. త్రివిధ దళాలతో సమన్వయం చేసుకోవడానికి శాస్త్రవేత్తల బృందాన్ని ఏర్పాటుచేస్తున్నారు. అంతరిక్షయుద్ధానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవడానికి కూడా భారత్ సిద్ధపడుతున్నదనేది మరో విశేషం. ప్రపంచంలోని పెద్ద దేశాలన్నీ అంతరిక్షాన్ని కూడా వేదికగా చేసుకుంటున్నాయి. కమ్యూనికేషన్ వ్యవస్థలను కాపాడుకోవడం, శత్రుదేశాల వ్యవస్థలను ధ్వంసం చేయడం, శత్రు దేశాలపై నిఘా వేయడం, ఉపగ్రహ వ్యవస్థల ఆధారంగా నియంత్రణలు, ఆదేశా లు సాగించడం తప్పనిసరైంది. అంతరిక్ష హంగుల ద్వారా శత్రు దేశానిది పైచేయి కాకుండా ఉండాలంటే, ఆ రంగంలో కూడా దీటుగా ఎదుగక తప్పదు. ఇటీవలే అంతరిక్షంలోని ఉపగ్రహాన్ని పేల్చివేసే ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించడం కూడా భారత్ అంతరిక్ష రక్షణ విధానంలో భాగమే.

## యానాంలో హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శన





యానాం : స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి ప్రక్కన గల మున్సిపల్ కళ్యాణ మండపంలో అఖిలభారత హస్తకళా చేనేత వస్త్ర ప్రదర్శన అమ్మకం ను ప్రారం భించారు .30-6-2019 నుండి 11-7-2019 వరకు ప్రదర్శించే ఈ హస్తకళ మేళా ను సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ గుజ్జు గౌరీ సరోజ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పోచంపల్లి ,గద్వాల ,నారాయణపేట, సిద్దిపేట,వరంగల్,వెంకటగిరి, మంగళగిరి, ఖాదీ వస్త్రాలు చీరాల,ఉప్పాడ, కంచి, ధర్మవరం, తదితర ప్రఖ్యాతి గాంచిన చేనేత కాటన్, పట్టు వస్త్రా లు ఎన్నెన్నో రకాలు ఈ వారం రోజుల్లో ప్రదర్శించ బడ తాయి అని ప్రజలం దరూ సందర్శించి ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని అన్నారు. దేశంలోనే పేరుగాంచిన కొండపల్లి బొమ్మలు, ఏట కొప్పాక బొమ్మ లు, నిర్మల్ టాయి స్,వరంగల్ లెదర్ బ్యాగులు సుమారు 200కు పైగా హస్తకళలు చేనేత వస్త్రాలు ఈ ప్రదర్శనలో ప్రదర్శించబడతాయి అన్నారు. ఈ కార్యక్రమాలు మున్సిపల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకే అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే చినరాజప్ప



పెద్దాపురం : పెద్దాపురం పట్టణంలో జగ్గంపేట వెళ్ళే రోడ్డులో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఒక కోటి 15 లక్షలతో ఏర్పాటు చేసిన మున్సిపల్ పార్కు ఓపెన్ జిమ్, వాటర్ ఫౌంటైన్‌ను పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరి బాబు రాజుతో కలిసి ప్రారంభించారు. వీటిలో రూ.84 లక్షలతో మున్సిపల్ పార్కు, రూ.21 లక్షలతో వాటర్ ఫౌంటైన్, రూ.10 లక్షలతో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయడం జరి గింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు నిమ్మ కాయల చినరాజప్ప మాట్లాడుతూ నియోజక వర్గ ప్రజల వినోదానికి, ఆరోగ్యానికి ఆహ్లాద కరం కలిగించేలా పట్టణంలో పార్కులు అభివృద్ధి చేశామని అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరి బాబు రాజు, వార్డు కౌన్సి లర్లు, వార్డు ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ కురుపూరి రాజు, బి.ఆర్.శేషాద్రి, వార్డు కౌన్సిలర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధస్వామిని దర్శించుకున్న అమర్‌నాథ్



అనకాపల్లి : పట్టణంలో గవరపాలెం జగన్నాధ స్వామిని అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్ సోమవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తీర్ద ప్రసాదాలు అందజేసారు. అనంతరం జగన్నాధస్వామి ఆలయ నూతన పాలకవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షులుగా దాడి ఈశ్వరరావు, ధర్మ కర్తలుగా కొణతాల త్రినాధరావు, కాండ్రేగుల సాంభ, కోరిబిల్లి మురళీకృష్ణ, కె. కృష్ణవేణి, కె. శ్రీరామమూర్తులను పాలకవర్గంగా నియమిస్తు న్నట్లు అమర్‌నాధ్ తెలియజేసారు. ఈసందర్భంగా నూతన పాలకవర్గం అమర్‌నాధ్‌కు కృతజ్ఞతలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, ప్రధాన కార్యదర్శి సూరిశెట్టి రమణ అప్పారావు, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ దాడి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జన్మదిన వేడుకలు



భీమునిపట్నం : భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నమ్మి శ్రీరామ్ జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు ఆద్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా నమ్మి శ్రీరామ్ కేక్ కట్ చేయించి పార్టీ కార్య కర్త లకు మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ ప్రతిష్ట కోసం నమ్మి శ్రీరామ్ ఎనలేని సేవలు చేశారని చెప్పారు . 25వ వార్డు నమ్మివానిపేటలో తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఇంత బలంగా ఉందంటే నమ్మి శ్రీరామ్ చేసిన కృషి మరువలేనిదని . జన్మభూమి కమిటీ సభ్యునిగా, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా ఎన్నో పదవులు అనుభవించారని, ఇంకా రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ నుండి ఎన్నో ఉన్నతమైన పదవులు అనుభవించాలని గంటా నూకరాజు అన్నారు. కాసరపు నాగరాజు, సంజీవ కుమార్, నూక రాజు, కామేష్, దుర్గారావు,కృష్ణారావు, రమణ పాల్గొన్నారు.

## కవి సమయం

### తెలుగు భాష

ప్రేమ చూపు మాటలతో తెలుగు భాష
తెనుగు పదాలల్లికతో చనువులాట
తేట తెలుగు కదలికలు నదములుగ
తెలుగువారి నోట పదములు బాగ.
ప్రతి యింట వారు ఆరాధన తెలుగు తల్లిని
ప్రతి ఊరువారు భాషించే తెలుగు భాషని
రాత - మాట- పాటలు తెలుగు కళలుగ
తోరణాలు తోవలు - తెలుగు ముంగిట.
శ్రీ కృష్ణ దేవరాయ తెలుగు సేవ
మొల్లరాతలో తెలుగు మధురం
భావకవిత స్వరాలు దేవులపల్లి
తెలుగుపాట తీపిదనం సి.నా.రె.
కూడికతో అక్షరాలు కుమ్మరించి
కలంపట్టి చేతితో అక్షరపట్టి
రాతిని మలిచి ప్రాణం పోసే
అమరశిల్పి జక్కన చార్య.
అచ్చ తెలుగు రూపకాలు
రంగుల తైలం
కుంచునుండి జారాడె బొమ్మల రూపం

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

## పంచాంగం

అమావాస్య రా.1.03; మృగశిర ఉ.8.33;
సా.వ.4.4.2ల 6.15

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయా లకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సం బంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలో చనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించి నంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవ కాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగి స్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయ వాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం.

## ట్రేడ్ లైసెన్స్‌లు అవసరం : జోనల్ కమిషనర్

భీమునిపట్నం : జోనల్ ఏరియా లో వ్యాపారాలు చేసుకుంటున్నా యజమానులు జోనల్ కార్యాలయ సిబ్బంది ట్రేడ్ లైసెన్స్ లు విషయమై డోర్ డోర్ ను సర్వే చేస్తారని వారికీ మీ వ్యాపారం కు సంబందించి ట్రేడ్ లైసెన్స్ ల వివరాలు తెలపాలని జోనల్ కమీషనర్ సి హేచ్ గోవిందరావు తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ లు లేని వారు జోనల్ సిబ్బంది ఇచ్చే నిర్దిష్ట దరఖాస్తు లో వ్యాపారం కు సబంధించిన వివరములు తో దరఖాస్తు జోనల్ కార్యాలయం కు అందజేయాలని అన్నారు. ట్రేడ్ లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేయుట జివిఎంసి ఏక్ట్ ప్రకారం నేరం అని లేకుండా వ్యాపారం చేస్తే జివిఎంసి నిబందల ప్రకారం సీజ్ చేస్తామని కమిషనర్ తెలిపారు.

## ప్రజలకు పోలీసులు భరోసా కల్పించాలి

### జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రారంభమైన స్పందన




7.2019 1. రాష్ట్ర డి.జి.పి., గౌతమ్ సవాంగ్ ఐ.పి.ఎస్., వారు అదేశాలు ప్రకారం సోమవారం నుంచి విశాఖపట్నం జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్.పి., శ్రీ బాబూజీ అట్టాడ ఐ.పి.ఎస్., పబ్లిక్ గ్రోవిన్స్ (స్పందన) కార్యక్రమాన్ని ప్రాంరంభించారు. ఈ కార్యక్రమము ప్రతి సోమవారం ఉదయం 1030 గంల నుంచి 1230 వరకు జిల్లా ఎస్.పి., స్వయంగా భాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరిస్తారు. ఈ రోజుకు గాను మొత్తం 09 ఫిర్యాదులను జిల్లా ఎస్.పి., స్వీకరించారు. వీటిలో అస్తులకు, కుటుంబ కలహలు మరియు ఉద్యోగం వేయిస్తానని మోసానికి సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్.పి., శ్రీ బాబూజీ అట్టాడ ఐ.పి.ఎస్., ఈ రోజు అనకాపల్లి, నర్సీపట్నం సబ్-డివిజన్ పరిధిలో పనిచేస్తున్న 24 మంది శక్తి టీమ్స్ సభ్యులతో జిల్లా ఎస్.పి., మాట్లాడుతూ ప్రజలలో పోలీసులు ఉన్నారనే భరోసా కల్పించాలని, విధ్యార్థినులు, మహిళలకు కౌన్సిలింగ్ ఇచ్చేటప్పుడు వారితో సానుభూతితో, మర్యాదగా ప్రవర్తించాలని, భాధిత మహిళలకు మేము ఉన్నామనే ధైర్యం కల్పించాలని అన్నారు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీల వద్ద ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్స్ మరియు చట్టాల పట్ల అవగాహన కల్పించాలని. బాల్యవివాహాలను నిరోధించాలని అన్నారు. విశాఖపట్నం శక్తి టీమ్స్ సహయం కొరకు 6309917171 నెంబరుకు సంప్రదించ వచ్చని జిల్లా ఎస్.పి., అన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయములో జిల్లా ఎస్.పి., శ్రీ బాబూజీ అట్టాడ ఐ.పి.ఎస్., తమ కార్యాలయములో ఈరోజు పదవీ విరమ .01.0ణ చేస్తున్న మొత్తం 6 గురు పోలీసు సిబ్బంది మరియు మినిస్టీరియల్ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. 1. డి.శ్రీనివాస్, ఎస్.ఐ., - 2. శ్రీ సి.కేశవరాను, ఏ.ఎస్.ఐ., 3. ఎల్.వి.నరసింహం , ఏ.ఆర్.ఎస్.ఐ., కె.నాగేశ్వరరావు, ఎ.ఆర్.హెచ్.సి., 5. ఎ.ఈశ్వరరావు, ఎ.ఆర్.హెచ్.సి., మరియు లలితా ప్రసాద్, రికార్డ్ అసిస్టెంట్ లు ఉన్నారు.

## వీరుమామకు ఆసరా ది మోస్ట్ ప్రామిసింగ్ ఈవెంట్ మేనేజర్ పురస్కారం



విశాఖపట్నం : అడ్వొకేట్స్ అసోసియేషన్ అఫ్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సదస్సు లో ,దేశ వ్యాప్తంగా వినియోగదారులకు తన ఈవెంట్స్ ద్వారా చైతన్యం కలిగిస్తున్నందుకు గాను ది మోస్ట్ ప్రామిసింగ్ ఈవెంట్ మేనేజర్ పురస్కారంతో సన్మానించారు. ఆంధ్ర ప్రదేశ్ వినియోగదారుల ఫోరమ్ చీఫ్ జస్టిస్ ఆర్ . మాధవరావు , ఆ చీఫ్ ప్యాట్రస్ అడ్వకేట్ హబీబ్ సుల్తాస్ అలీ, జాతీయ అధ్యక్షులు రతస్ రాజ్, జాతీయ కార్యదర్శి కృష్ణ ప్రసాద్ బెహరా,తెలంగాణ ప్రెసిడెంట్ రమేష్ కలిసి ఈ పురస్కారం ప్రధానం చేసారు. ఆసరా ద్వారా ఏ వినియోగ దారునికి ఎటువంటి అసౌకర్యం కల్గిన ముందుండి సాహయం చేస్తామని ప్రతి నెల కళాశాలలో కూడా వినియోగదారునికి చైతన్యం కల్గిస్తానని , వినియోగదారులు ఎటువంటి మోసానికి గురైన వెంటనే 9912999949 నంబరులో తమకు జరిగిన అన్యాయాన్ని వాట్సాప్ ద్వారా చెప్పవొచ్చని, వెంటనే ఆసరా టీమ్ స్పందించి వినియోగదారునికి అండగా నిలిచి,న్యాయం జరిగే వరకు పోరాడతామని, ఇప్పటి వరకు ఆసరా 100 కు పైగా కేసులు వినియోగదారుల వైపు గెలిచామని వీరుమామ తెలిపారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

# సర్వసభ్య సమావేశం



భీమునిపట్నం : వాలంటీర్ల నియామకానికి రంగం సిద్ధం చేస్తున్నామని, అర్హులైన అభ్యర్థులు ఈ నెల ఐదవ తేదీలోపున దరఖాస్తు చేసుకోవాలని భీమిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లవరాజు పేర్కొన్నారు. సోమవారం భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన చివరి సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామ వాలంటీర్ లుగా ఉండేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల ఐదవ తేదీలోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముఖ్యంగా వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు కలిగి ఉండి. ఇంటర్, పాలిటెక్నిక్, ఐటిఐ. వీటిలో ఏదైనా విద్యార్హత కలిగి ఉండాలని తెలిపారు. గ్రామంలో యాభై ఇళ్ళకు ఒక వాలంటీర్ చొప్పున ఉండే ఆ వ్యక్తి ప్రభుత్వ పథకాలను చేరవేయడం లో భాద్యత కలిగి ఉంటారని గుర్తు చేసారు. ఈ సందర్భంగా మండలాద్యక్షురాలు యరబాల క్రిష్ణవేణి మాట్లాడుతూ ప్రజలకు మనం అందరం సేవచయడానికి వచ్చామని అన్నారు ఈ రెండున్నర సంవత్సరాలు నాకు సహ కరించి ప్రతీ ఒక్కరికి దన్యవాదాలు తెలిపారు.. బడ్జెట్ తక్కవ ఉన్నా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈ సర్వ సభ్య సమావేం చివరిది కావడంతో గత ఐదేళ్ల పాటు తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ ప్రజా ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.టి.సి సరగడ అప్పారావు,, యం.పి.పి యరబాల కృష్ణ వేణి, యం పిటిసిలు, మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం

పెద్దాపురం : ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఏడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎన్ఎస్‌విబి. వసంతరాయుడు తెలిపారు. వీటిలో ఎలక్ట్రికల్ తీగ ఇంటి పై నుండి వెళ్ళడం ద్వారా ప్రమాదానికి గురయ్యే అవకాశం వున్నందున తొలగించాలని, మాజీ సైనికులకు ప్రభుత్వం భూమిని యిప్పించమని, స్మశానానికి వెళ్ళే రహదారిని అభివృద్ధి చేయమని, ఆస్థిని తీసుకుని కొడుకు బాగోగులు చూడలం లేదని, మంజూరు చేసిన స్థలానికి ప్రభుత్వ పట్టా యిప్పించమని, స్థల వివాదానికి సంబంధించి సర్వే చేయించుమని, ఇసుక ర్యాంపులు మూసివేయడం ద్వారా భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నామని అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో వసంతరాయుడు తెలిపారు.

## నేడు మరిడమ్మ అమ్మవారి జాతర



పెద్దాపురం : పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఈ నెల 2వతేదీ నుంచి ప్రారంభమై ఆగస్టు 7వతేదీ వరకు జరగనున్న సందర్భంగా సోమవారం రాత్రి అమ్మవారి జాగరణకు దేవాలను అధి కారులు ఏర్పాటు చేశారు. ఈ ఉత్సవంలో భక్తులు అమ్మవారి దర్శన సమయంలో ఏ విధమైన అసౌకర్యానికి లోను కాకుండా రుసుం, ఉచిత దర్శనాలకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. దేవా లయాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో దేదీప్య మానంగా అలంకరించారు. జాతరను విజయ వంతంగా ముగియడానికి దేవాలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారం తీసు కుంటున్నారు. జాగరణకు స్థానిక ఎమ్మెల్యే చినరాజప్ప, ఎంపీ వంగా గీతా విశ్వనాధ, కురసాల కన్నబాబు, రాజా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

**I, Gonthina swamy naidu, s/o gonthina appadu, Resident of**
4-121. GONTHINAVANIPALEM, SONTYAM, VISAKHAPATNAM, AP,
**do hereby declared that changed my old name Gonthina swamy naidu, to new name GONTHINA VENKATA SWAMY NAIDU,**
S/O GONTHINA APPADU
**request all to consider my name**
**GONTHINA VENKATA SWAMY NAIDU,**
S/O GONTHINA APPADU

# 20 నుంచి మౌంట్ అబులో మీడియా జాతీయ సదస్సు



విశాఖపట్నం : రాజ్‌యోగ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్, ప్రజాపిత బ్రహ్మ కుమారీశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20వతేదీ నుంచి నాలుగు రోజుల పాటు జాతీయ మీడియా సదస్సును నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయం నిర్వాహకురాలు బి.కె.రామేశ్వరి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామేశ్వరి మాట్లాడుతూ 'విశ్వ శాంతి-సమైక్యత కోసం ఆధ్యాత్మి కార్య క్రమాలు-మీడియా పాత్ర' అనే అంశంపై ఈ ఏడాది నిర్వహిస్తున్న సదస్సుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, ఫిల్మ్ జర్నలిస్టులు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి హాజరవుతారని, అదేవిధంగా విదేశీ జర్నలిస్టులు కూడా హాజరై వత్తళ్ళు లేకుండా వార్తా సేకరణలు, రాజయోగ విశిష్టతను గురించి మాట్లాడుతారన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత పదేళ్ళుగా విశాఖ (హెచ్.బి.కాలనీ) ప్రజాపిత బ్రహ్మకుమారీశ్వరీయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ప్రతి నిధులు మౌంట్ అబులో జరిగే జాతీయ మీడియా సదస్సుకు హాజరవుతున్నారన్నారు. క్రమశిక్షణ, వత్తిళ్ళ నుంచి దూరానికి, ఆరోగ్య పరిరక్షణకు రాజయోగ కార్యక్రమాలు ఎంతో తోడ్పడ తాయన్నారు. ఈ సదస్సులో పాల్గొనే మీడియా సోదరులు జూలై 10వతేదీ లోపు విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో మేనేజరును సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో విజెఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజ్‌పట్నాయక్, సంయుక్త కార్యదర్శి దాడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయసాయిరెడ్డి జన్మదినోత్సవ వేడుకలు



విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ చేస్తున్న కె.గోపాల్‌రెడ్డి



పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి

విశాఖపట్నం : రాజ్యసభ సభ్యులు, వైసీపీ నేత విజయసాయిరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా 31వ వార్డు వైసీపీ నేత గోపాల్‌రెడ్డి కార్యాలయంలో పేదలకు బియ్యం పంపిణీ చేశారు, రైల్వే న్యూ కాలనీ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, విద్యాసామగ్రిని వైసీపీ నేత కె.గోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విజయసాయిరెడ్డి కృషి చేశారన్నారు. ఆయన జన్మదినోత్సవాన్ని నిరాడంబరంగా జరుపుకోవాలని, సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రజ లకు న్యాయం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం వేలంగిని, ఉపాధ్యాయులు సీహెచ్ రవణమ్మ, ఎస్.రమణి, ఎన్. అచ్చింనాయుడు, వైసీపీ మహిళా కార్యకర్తలు బి.బంగారమ్మ, ఎన్.రమణమ్మ పాల్గొన్నారు.

# అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి



సబ్బవరం : 9నెలల చిన్నారిపై అత్యాచారం చేసి హత్యకు పాల్పడినందుకు నిరసనగా సోమవారం బత్తిన సతీష్ అంజని ఆధ్వర్యంలో అమృతపురం, సూరెడ్డిపాలెం, తవ్వవానిపాలెం, గ్రామం విద్యార్థులుబాలికలు జోడిగుళ్ల నుండి మూడు రోడ్ల కూడలి వరకు ఫ్లెకార్డులు పట్టుకుని అత్యాచారం చేసిన నింది తుడిని కఠినంగా శిక్షించాలని భారీర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి అత్యాచారాలపై న్యాయ స్థానాలు చట్టాల్లో లోపాలకు అవకాశం ఇవ్వకుండా కఠినంగా నిందితుడిని శిక్షించాలని అన్నారు. అభం-శుభం తెలియని 9 నెలలచిన్నారిపై జరిగిన ఘాతుకం అమానుష మన్నారు. మృగాల కంటే హీనంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బత్తిన కనకరాజు, సంతోష్,బి.లిల్లిన్‌కుమారి, కర్రి దుర్గాప్రసాద్, అప్పలరాజు, వడిశల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



అనకాపల్లి : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాథ్ విజ్ఞప్తి చేసారు. అనకాపల్లి శాసన సభ్యునిగా ఎన్నికైన అనంతరం మొట్ట మొదటి సారిగా స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఆయన విచ్చేసారు. అనంతరం వైద్యులు, ఇతర సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. గ్రామీణ జిల్లాకు ప్రధాన కేంద్రమైన అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నిర్వాహణకు అవసరమైన నిధులకు మంజూరు కృషి చేస్తానన్నారు. ప్రతీ విభాగంలో సమర్ధవంతమైన సేవలు అందాలన్నారు. ఎటువంటి లోటు పాటులున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా వ్యవహరించవద్దని సూచించారు. అత్యవసర విభాగం మతశిశుసంరక్షణ విభాగంలో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

ముందుగా సూపరిడెంట్ జగన్మోన్‌రావు ఆధ్వ ర్యంలో అమర్‌కు ఘనస్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమీషనర్‌రాము, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మంద పాటి జానకిరామరాజు, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వర రావు, కొణతాల మురళీ, బొడ్డేడ శివ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్‌బాయ్స్‌కు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

భీమునిపట్నం : తగరపువలస, భీమిలి లో వార్తాపత్రికలను పంపిణీ చేస్తున్న పేపర్‌బాయ్ లు సుమారు 40మందికి సాగి రఘువర్మ ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు స్థానిక ప్రెస్‌క్లబ్ లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ట్రాఫిక్ ఎస్.ఐ పి.రామారావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి విపత్తు సమయంలో నైనా మనకు వార్తా పత్రికలను అందించేది పేపర్ బాయ్స్ అనీ తెలిపారు. ఇలాంటి పేపర్ బాయ్స్ ను గుర్తించి వారికి ఉచితంగా పుస్తకాలు ఇవ్వడం చాలా గొప్ప విషయమనీ అన్నారు. సెంచేరియన్ లయన్స్ క్లబ్ ప్రతి నిధులు బి. బాలసుబ్రమణ్యం, చాగంటి.సుబ్బారావు లు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరపున ఎందరికో సహాయం చేసామనీ ఈ విధంగా పేపర్ లను మనకు అందించేవారికి గుర్తించడం గొప్ప విషయమనీ తెలిపారు.ఈ కార్యక్రమంనకు అధ్యక్షత వహించిన ఆంధ్ర ప్రభ, విశాలాంధ్ర విలేకరులు రంగధామం, ఎల్.గణపతి బాయ్స్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఉదయం పేపర్ వేయడానికి ఎంతో కష్టపడుతున్నారనీ అదే కష్టం చదవడంలో చూపించి నట్లయితే మరింత సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు ఎస్. వాయునందనరావు, ఎం. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# 4న ఇస్కాన్ శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర

విశాఖపట్నం : సాగర్ నగర్ ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్వర్యంలో ఇస్కాన్ నగరశాఖ అధ్యక్షులు సాంబదాస్ మాతాజి నితాయిసేవినిల సారథ్యంలో ఈ నెల 4న శ్రీ జగన్నాథ స్వామి వారి రథ యాత్రను ఘనంగా నిర్వహించు చున్నాము. ఈ రథ యాత్రలో 4 రథాలు పాల్గొంటాయి. పాత జైల్ రోడ్డు ప్రభుత్వ మహిళా కళాశాల వద్ద 4వ తేదీ సాయంత్రం 4గంటలకు మంగళధ్వని, వేదమంత్ర పఠనం హరేకృష్ణ మహామంత్ర సంకీర్తన, కోలాటం, భజనలతో రథ యాత్ర ప్రారంభమై డాబాగార్డెన్స్, జగదాంబ జంక్షన్ సర్క్యూట్ హౌస్ మీదుగా సిరిపురం జంక్షన్ దరి గురజాడ కళాక్షేత్రం వద్దకు చేరుకుంటుంది. అనంతరం గురజాడ కళాక్షేత్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి సుభద్ర బలభద్ర సమేత శ్రీ జగన్నాధస్వామి వారిని అధిష్టింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. తదుపరి భక్తులే స్వయంగా తయారుచేసిన 108 రకాల ప్రసాదాలను స్వామికి నివేదన చేసి నిరాజన మంత్రపుష్పాలను సమర్పించడం జరుగుతుంది. గురజాడ కళాక్షేత్రం వేదికపై శ్రీ జగన్నాధుని విశిష్టతపై సాంబదాస్, మాతాజి నితాయిసేవిని ప్రసంగిస్తారు. చందనా డాన్స్ అకాడమీ విద్యార్థులచే కూచిపూడి నృత్య ప్రదర్శన కూడా ఏర్పాటు చేయడమైనది. రథ యాత్రలో పాల్గొన్న భక్తులకు మహాప్రసాదము కలదు. కావున భక్త మహాశయులు యావన్మంది శ్రీ జగన్నాధస్వామి వారి రథ యాత్రలో పాల్గొని తీర్ధ ప్రసాదములు స్వీకరించమని కోరుతున్నాము.

## బుద్ద రమణాజీకి ఉత్తమ గవర్నర్ అవార్డు



అనకాపల్లి : అనకాపల్లి పట్టణానికి చెందిన రోటరీ క్లబ్ సభ్యులు బుద్ద రమణాజీకి ఉత్తమ సహాయ గవర్నర్ అవార్డు లబించింది. గవర్నర్ జి.విశ్వనాధం ఈఅవార్డును అంధజేసారు. ఆదివారం రాత్రి విశాఖపట్నం 2018, 19 సంవత్సరానికి గాను, జిల్లా 30-20 అవార్డు నైట్ వేడుకలలో భాగంగా ఈ అవార్డును అందజేసారు. ఈ కార్యక్రమంలో పిడీజీ శ్యామ్, డీజిఈ రామారావు, విజయవాడ నుంచి హాజరయ్యారు. వాల్టేర్ క్లబ్‌లో జరిగిన ఈ వేడుకలలో ప్రసాద్, రఘురామ్ జోహార్ కె.సంతోష్, కె, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## కేథరిన్ విద్యాసంస్థల వన మహోత్సవం



భీమునిపట్నం : భీమిలి పావురాల కొండ పైన వన మహోత్సవం సోమవారం కేథరిన్ విద్యాసంస్థల అదినేత ఆలివర్ రాయి అధ్వర్యం లో సుమారు 10,000 సీడ్ బాల్స్ వెదజల్లారు ఈ కార్యక్రమానికి వాటర్ మాన్ డాక్టర్ రాజేంద్రసింగ్, ముఖ్య అతిదిగా హాజరుఅయ్యారు. ఈ సందర్భంగా కేథరిన్ విద్యాసంస్థల అధినేత ఆలివర్ రాయి మాట్లాడుతూ రాజస్థాన్ లాంటి అడవి ప్రాంతంలో 13 నదులను పుఅర్జీవెంపచేసిన మహనీయుడు. డాక్టర్ రాజేంద్రసింగ్ అని అన్నారు.

**IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL- CUM-ADDL DISTRICT JUDGE AT VIZIANAGARAM (Family Court)**
**M.O.P.477/2018**

**Between:**
**K.Simhachalam ...Petitioner**
**And:**
**Shake Karimulla & others ...Respondents**
**Notice To:**
**<u>The Respondents 1 and 2</u>**
**1.Shake, Karimulla, S/o.Adam, Door no.65-4, Chilukuluripeta Village, Ragannapalem area, Guntur District.**
**2.Shaik Nagoar Meera, W/o.Mohammed Hanif, D.No.32-363, Chilukuluripeta Village, Guntur District.**

Take notice that the above petition filed by the petitioner under section 166 of M.V.Act for grant of compensation and the said case is stands posted to **19-07-2019 at 10:30 am** before the above court for your appearance, failing which the matter will be decided in your absence exparte.

**V.Ramana Murthy**
**Advocate**
**Advocate for the Petitioner**

**N THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.343/2018**

Between :
Kanithi Kishore Babji …Plaintiff
And
Kanithi Sasibhushana Rao & 4 others ...Defendants

**NOTICE**

**To,**
**DEFENDANT No.5**
**Ragipindi Guruswami Reddy,**
S/o. Late. Pera Reddy,
D.No. 33-13-2/1, Allipuram,
Visakhapatnam-530004

Please take notice that the above numbered suit filed by the plaintiff for partition of the plaint schedule properties and other consequential relieves etc.,and the said matter is stands posted to **12-07-2019** therefore you are informed to present before the Hon'ble Court at **10:30 A.M** either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

**S.ARUN DEV & K.RAJA GOPALA RAO**
**Advocates**
Flat No.203, Dolphin Heights Apartments,
Siripuram,Visakhapatnam.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.697/2018 in O.S.343/2018**

Between :
Kanithi Kishore Babji ...Petitioner/Plaintiff
And
Kanithi Sasibhushana Rao & 4 others
...Respondents/Defendants

**NOTICE**

**To,**
**RESPONDENT No.5**
**Ragipindi Guruswami Reddy,**
S/o. Late. Pera Reddy,
D.No. 33-13-2/1, Allipuram,
Visakhapatnam-530004

Please take notice that the above numbered petition filed under Order XXXIX, Rule ! & 2 of CPC and the said matter is stands posted to **12-07-2019** therefore you are informed to present before the Hon'ble Court at **10:30 A.M** either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

**S.ARUN DEV & K. RAJA GOPALA RAO**
**Advocates**
Flat No.203, Dolphin Heights Apartments,
Siripuram,Visakhapatnam.

**IN THE HON'BLE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.698/2018 in O.S.343/2018**

Between
Kanithi Kishore Babji ...Petitioner/Plaintiff
And
Kanithi Sasibhushana Rao & 4 others
...Respondents/Defendants

**NOTICE**

**To,**
**RESPONDENT No.5**
**Ragipindi Guruswami Reddy,**
S/o. Late. Pera Reddy,
D.No. 33-13-2/1, Allipuram,
Visakhapatnam-530004

Please take notice that the above numbered petition filed under Order XXXIX, Rule ! & 2 of CPC and the said matter is stands posted to **12-07-2019** therefore you are informed to present before the Hon'ble Court at **10:30 A.M** either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)

**S.ARUN DEV & K.RAJA GOPALA RAO**
**Advocates**
Flat No.203, Dolphin Heights Apartments,
Siripuram,Visakhapatnam.

# మున్సిపల్ హెల్త్ ఆఫీసర్‌గా డా.ప్రణీత



విజయనగరం : విజయనగరం పురపాలక ప్రజారోగ్య అధికారిణిగా డా.బి.ప్రణీత నియమితు లయ్యారు. సాలూరు మండలం తోణాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆమెను డిప్యూటేషన్‌పై పురపాలక సంఘంలో ఎంహెచ్ఓగా నియమించారు. సోమవారం ఆమె పూర్తిస్థాయిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధి కారులు, ప్రజల సహకారంతో పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుదలకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ద్వారా చైతన్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి పట్టణంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నియంత్రించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాకాలంలో ముందస్తు చర్యల్లో భాగంగా దోమల నియంత్రణకు ప్రణాళికలను అమలు చేస్తామన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ముఖ్య బాధ్యతగా భావించాలి

విజయనగరం : తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలనే స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ఎంత ముఖ్యమో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కూడా అంతే ముఖ్యంగా భావించాలన్నారు. రోజువారి పారిశుద్ధ్య తనిఖీల్లో భాగంగా సోమవారం కమిషనర్ ఎస్.ఎస్.వర్మ పలు వార్డుల్లో పర్యటించారు. పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు. పురపాలక వాహనాలు చెత్త తీసుకువెళ్లడానికి ప్రతీరోజు వస్తున్నాయో లేదో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అలాగే సామూహిక మరుగుదొడ్ల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందన్నారు. పలు వ్యాధులకు మూలకారణం అపరిశుభ్ర వాతావరణమని, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో దీనిని నియంత్రించాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత బాధ్యత ప్రతీ ఒక్కరిదన్నారు. కాలనీ అసోసియేషన్లు స్వచ్ఛభారత్ స్ఫూర్తితో వారి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. చెత్తా, చెదారాలను కాలువల్లో, రోడ్లపై వేయకుండా, తడి, పొడి చెత్తలను వేరుచేసి పురపాలక వాహనాలకు అందజేయాలని సూచించారు. నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# 'వెలుగు' వృద్ధాశ్రమానికి వితరణ



విజయనగరం:స్థానిక బాబామెట్టలో ఏ.టి.కె. స్వచ్ఛంధ సంస్థ నిర్వహిస్తున్న వెలుగు వృద్ధాశ్రమానికి జిల్లా ఎల్.కోట మండలం మల్లివీడు గ్రామానికి చెందిన పి.వి.ఎస్.ఆర్.స్టీల్స్ డైరక్టర్ బోను సన్యాసిరావు, ఎర్ని కుమారి(మాజీ సర్పంచ్ మల్లివీడు) దంపతులు 50వేల రూపాయల విలువగల దుప్పట్లు, స్టీల్ మంచాలు, చీరలు పంపిణీ చేశారు. అలాగే ఆశ్రమ నిర్వాహకులు, సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ విజయనగరం మున్సిపల్ ఉపాధ్యాయులు పాశల అప్పలనాయుడు, లీడర్ పత్రికాధిపతి వి.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమానికి విశేష స్పందన



విజయనగరం : విజయనగరం పురపాలక కార్యాలయంలో సోమవారం ఉదయం ప్రారంభ మైన స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ప్రజలు తరలివచ్చి అధికారులకు తమగోడును విన్నవించుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తూ, అప్పటికప్పుడే సమస్యల పరిష్కారానికి ఆయా శాఖాధికారులకు ఆదేశాలు జారీచేశారు. తొలిరోజు స్పందన కార్యక్రమానికి 28 అర్జీలు వచ్చాయి. ఇందులో టౌన్‌ప్లానింగ్‌కు సంబంధించి ఆరు అర్జీలు, పబ్లిక్ హెల్త్‌కు సంబంధించి నాలుగు, రెవిన్యూకు సంబంధించి మూడు, మెప్మాకు సంబంధించి మూడు, ఇంజనీరింగ్‌కు సంబంధించి ఆరు అర్జీలు, ఇతర సమస్యలపై ఆరు అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కమిషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పురపాలక సంఘంలో ప్రతీ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల నుండి గ్రీవెన్స్ తీసుకున్న తరువాత రశీదు ఇస్తున్నామని, అలాగే ఫిర్యాదుదారుని మొబైల్ నెంబర్ తీసుకుంటున్నామన్నారు. రశీదు తీసుకున్న తరువాత సమస్య ఎన్నిరోజుల్లో పరిష్కరిస్తామో టైమ్‌లైన్ ఇస్తున్నామన్నారు. సమస్యను ఈ టైమ్‌లోగా పూర్తి చేస్తామని రశీదులో మెన్షన్ చేస్తున్నామన్నారు. అలాగే ఆ రశీదులను విధిగా రాండమ్ చెక్‌చేసుకోవాలని అధికారులకు సూచించామన్నారు. రశీదులు ఇచ్చి పట్టించుకోలేదనే పరిస్థితి రాకూండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను, కోర్టు పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుందన్నారు. తమ పరిధిలో ఉండే సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఎంఇ మత్స్యరాజు, డిఇలు వంశీకృష్ణ, అప్పారావు, సిటీ ప్లానింగ్ ఆఫీసర్లు హరిదాసు, శోభన్‌బాబు, ఎంహెచ్ఓ డా.ప్రణీత, టిపిఓ కనకారావు, అకౌంట్ ఆఫీసర్ రోజావెంకటలక్ష్మి, పర్యావరణ ఇంజనీర్ వెంకటరమణ, సీనియర్ అసిస్టెంట్‌లు భాస్కరరావు, రమేష్‌రాజు, వినోద్, అప్పలరాజు, భారతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముమ్మాటికీ ఇది రాజకీయ కక్షే

అమరావతి: ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా కార్యకర్తలపై దాడులు పెరి గాయని ఆ పార్టీ నేతలు డీజీపీ సవాంగ్‌కు ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రులు చినరాజప్ప, సోమిరెడ్డి, నేతృత్వంలో తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలు డీజీపీని కలిశారు. దాదాపు 140 దాడుల్లో ఆరుగురు తెదేపా కార్యకర్తలు హత్యకు గురయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. 80 భౌతిక దాడులు.. 54 చోట్ల ఆస్తుల విధ్వంసం జరిగిందంటూ వాటికి సంబంధించిన వివరాలను నేతలు డీజీపీకి అందజేశారు. మత్స్యకార మహిళ పద్మ, బీసీ మహిళ అలివేలమ్మపై దాడికి వైకాపా నేతలే కారణమని నేతలు ఆధారాలను అందజేశారు. అనంతరం నేతలు మీడియాతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైకాపా నేతలు భయాందోళనలు సృష్టిస్తున్నారని దుయ్యబట్టారు.

## ఉత్తర నియోజకవర్గ వైకాపా కార్యాలయంలో

# ఘనంగా విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకలు



విశాఖ సిటీః సోమవారం బాలయ్య శాస్త్రి లేఔట్‌లో గల ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కె కె రాజు అద్వర్యంలో రాజ్యసభ సభ్యుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి విజయ సాయిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ స్వర్గీయ వై యెస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వై యెస్ జగన్మోహన్ రెడ్డి స్థాపించిన పార్టీలో చేరి ప్రత్యర్థులు ఎన్ని కుయుక్తులు పన్నినా వాటిని సరైన సమాధానం తో ఎదుర్కొని పార్టీ అధికారంలో రావడానికి క ృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సత్తి రామక ృష్ణ రెడ్డి, రొంగలి జగన్నాథం, సనపల చంద్రమౌళి, బాణాల శ్రీనివాస్, తో పాటు నియోజకవర్గ లోగల వార్డు అధ్యక్షులు నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యంపీ ఎంవీవీకి ఘన సన్మానం



విశాఖ సిటీః విశాఖ యంపీ ఎంవీవీ సత్యనారాయణను నగర ఎక్స్ కార్పొరేటర్లు పార్టీ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. బుద్ధా నీలకంఠం ఆధ్వర్యంలో ఎంపీకి దుశ్శాలువా కప్పి, పుష్ప గుచ్చాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యంపీ ఎంవీవీ సత్యనారాయణ వారితో కాసేపు ముచ్చటించారు. యంపీని కలిసిన వారిలో ఎక్స్ కార్పొరేటర్లు పొట్టంగి సాయిలక్ష్మి, పెంటకోట ముత్యాల నాయుడు, సీరం జ్ఞాన ప్రకాష్ , హేమలత , ప్రకృతి చిన్నారావు, పోలిపల్లి జ్యోతి, పార్టీ నేతలు వి.జానకిరామ్, ఎం.పైడి రాజు, పి.చిన్ని,పి.రాజ్ కుమార్, ఎస్.రాము, సుగుణ కుమార్, పి.ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తితిదే జేఈవో శ్రీనివాసరాజు బదిలీ



అమరావతి: తితిదే తిరుమల జేఈవో శ్రీనివాసరాజును ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన్ను సాధారణ పరిపాలన శాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాసరాజు సుమారు ఎనిమిదేళ్ల పాటు తితిదే జేఈవోగా పనిచేశారు. 2011లో రెండేళ్ల కాలపరిమితితో ఆయన జేఈవోగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత నాలుగుసార్లు జేఈవోగా శ్రీనివాసరాజును కొనగిస్తూ అప్పటి ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీ చేశాయి. సుదీర్ఘ కాలంగా ఆయన కొనసాగుతుండటంతో తాజాగా ఆయన్ను బదిలీచేస్తూ ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరోవైపు వీఎంఆర్‌డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్‌గా ఉన్న బసంత్‌కుమార్‌కు తితిదే జేఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించింది. తక్షణమే బాధ్యతలు చేపట్టాలని ఆయన్ను ప్రభుత్వం ఆదేశించింది.

# ఘనంగా విజయసాయి రెడ్డి పుట్టినరోజు



అరకువ్యాలీ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు, వి. విజయసాయిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైయస్సార్ అభిమానుల సమక్షంలో అరకులోయలోని వైఎస్సార్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్, డాక్టర్ కుంభా రవిబాబు ఆధ్వర్యంలో జరిగింది. అరకు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు వీరభద్రరావు, కాసులమ్మ, మరియు సుభాష్, చిన్నారావు, నాని, చంద్రుబాబు, కొండబాబు, భాస్కరరావు, సుక్రయ్య, సద్దు, మొద్దో, విజయ్ కుమార్, రాజారావు, పరశురాం, అశోక్, శంకర్, గాసినాయుడు మరియు ఆరు మండలాల తాజా మరియు మాజీ ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపిపి, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆసరా రెండవ జాతీయ సమావేశం



విశాఖపట్నంః ప్రస్తుత కాలంలో వినియోగదారులు చాలా బిజీగా ఉన్నారు వారికి తమ హక్కులు గుర్తు చేసే విధంగా ఆసరా సంస్థ యాక్ట్ 1986 కన్స్యూమర్ హక్కులను ఉద్దేశించి ఆసరా చీఫ్ సభ్యులు ఆలీ జాతీయ అధ్యక్షులు రత్న రాజు జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణ ప్రసాద్ గారు ముఖ్య అతిథిగా జడ్జి మాధవరావు విశాఖపట్నం కన్స్యూమర్ జడ్జి శ్రీ లీలావతి కన్స్యూమర్ పోరామ్ 2 జడ్జి శ్రీ సూర్య భాస్కరం చీఫ్ స్ట్రబవర్ గౌరవ ఎంవివి సత్యనారాయణ గారు విశాఖపట్నం ఎంపీ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకి సేవలందించినందుకు అద్దంకి గిరి బాబుకి, గౌరవ జడ్జి శ్రీ మాధవరావు చేతుల మీదుగా జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ చెన్నూరి ఉపాధ్యక్షులు అద్దంకి గిరిబాబు జనరల్ సెక్రటరీసెక్రెటరీ సునీల్ చౌదరి ఆశా ఆర్గనైజింగ్ కమిటీ వీరు మామ, ప్రతాప్ బెహరా పాల్గొన్నారు.

## సిటీ పోలీసు కమిషనర్ ఆర్కే మీనాకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



సిటీ పోలీసు కమిషనర్ ఆర్కే మీనాకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏపీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంట్యాడ శంకరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరదరాజు, మహిళా ప్రతినిధి లక్ష్మీ పూజ, రవిరత్నం, డి. శివ, జి.ఎస్. ప్రకాష్, శాంతికుమార్, డి. రాజేష్, కుమార్, తదితరులు

# జీఎస్టీ.. గొప్ప పరోక్ష పన్నుల సంస్కరణ

## విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ



విశాఖ సిటీః పరోక్ష పన్నుల విధానం లో నూతన అధ్యాయం అని విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ అన్నారు.విశాఖ నోవొటెల్ హోటల్ లో జీఎస్టీ డే వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా కార్యక్రమాన్ని జీఎస్టీ ప్రిన్సిపాల్ చీఫ్ కమిషనర్ హరే రామ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఎంవీవీ ముందుగా జీఎస్టీ డే శు భాకాంక్షలు తెలియజేసారు . భారత దేశం లో జీఎస్టీ అమలుచేసి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తిఐన సందర్భంలో ఈవేడుక జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో 160 దేశాలకు పైగా జీఎస్టీ విజయవంతం గా అమలుచేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. జీఎస్టీ ముఖ్య ఉద్దేశ్యమైన ధరల నియంత్రణ ఈజీ అఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా సాధించగలిగామన్నారు.

జీ ఎస్ టీ రాకముందు దేశంలో పలురకాలైన పరోక్ష పన్నులు వుండేవన్న ఎంపీ గారు వాటికి ఉదాహరణగా వ్యాట్, ఎక్సజ్ డ్యూటీ, సర్వీస్ ,లగ్జరీ,వినోదపు ,ఎంట్రీ టాక్స్ మొదలైన వాటిని ప్రస్తావించారు.తద్వారా వ్యాపారస్తుల పై కంప్లియెన్సు బర్డెన్ ఉండేదన్నారు.

ఈనేపథ్యంలో ఒకే దేశం, ఒకే పన్ను విధానంలోకి జీఎస్టీ తీసుకురావడం గొప్ప పరోక్ష పన్నుల సంస్కరణ అన్నారు. హరేరామ్ మాట్లాడుతూ తాను ఇప్పటివరకు హాజరైన జీఎస్టీ కౌన్సిల్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పలువురు పొరుగు రాష్ట్రాల జీఎస్టీ ప్రతినిధులు మెచ్చుకున్నవిషయాన్ని తెలియజేసారు. అలాగే జీఎస్టీ వసూళ్లలో పలు విభాగాల్లో పెండింగ్ లో ఉన్న బిల్స్ మంజూరుకు చొరవతీసుకోవాలని ఎంవీవీ గారిని ఈ సందర్భంగా కోరారు.

ఈ కార్యక్రమంలో ,ప్రిన్సిపాల్ కమీషనర్ (అప్పీల్స్ )రంగబాబు ,ప్రిన్సిపల్ కమీషనర్ డీకే శ్రీనివాస్ , ఏపీ ఛాంబర్ ప్రతినిధులు సాంబశివరావు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వ్యక్తి మృతి



ములగాడ: మల్కాపురం జనతా కాలనీలో కుటుంబ సభ్యులతో నివాసముంటున్న వేగి గోపాలకృష్ణ(35) అనే వ్యక్తి ఫ్యాన్ కు ఉరి పోసుకుని మృతి చెందినట్లు మల్కాపురం పోలీసులు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గోపాలకృష్ణ తన భార్యతో నివాసముంటూ హెచ్పిసిఎల్ లో కాంట్రాక్ట్ కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు ఆదివారం ఉదయం భార్య భర్తల మధ్య చిన్నపాటి గొడవ రావడంతో భార్య లక్ష్మి తన పుట్టింటికి అనకాపల్లి వెళ్లిపోగా రెండుమార్లు ఫోన్లో మాట్లాడి రమ్మని కోరగా ఆమె నిరాకరించడంతో గోపాలకృష్ణ మనస్థాపానికి గురై ఆదివారం అర్ధరాత్రి ఫ్యాను ఉరి వేసుకోగా తెల్లవారుజామున భార్య లక్ష్మి జనతా వచ్చి చూసేసరికి తలుపులు మూసి ఉండడంతో స్థానికుల సహాయంతో తలుపులను తెరిచి చూసేసరికి గోపాలకృష్ణ ఫ్యానుకు వేలాడడం చూసి వెంటనే విషయాన్ని మల్కాపురం పోలీసులకు తెలియజేశారని వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని మల్కాపురం సీఐ లంక భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఎస్ ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## వాసప్రస్థ వృద్ధ ఆశ్రమంలో పండ్లు పంపిణీ



విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్,ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి వి.విజయసాయిరెడ్డి జన్మదినం సందర్భంగా 38 వార్డు పి.ఆర్.గార్డెన్స్ లో వాసప్రద్ద వృద్ధ ఆశ్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పండ్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ చొక్కాకులు వెంకటరావుగారు, బాణాల శ్రీను, బొడ్డు ఎర్రు నాయుడు, యన్.రవికుమార్,సరస్వతమ్మ, వి.శివ, చంద్రశేఖర్, సబ్బవరపు శ్రీను, అప్రోజ్, పోతు సత్యనారాయణ, నంబల్లా ఈశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణి



ములగాడ: జీవీఎంసీ 46 వార్డు శ్రీహరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం మాస్టర్ హోమియో వైద్యాలయం జగద్గురు పీఠం జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె ఎస్ శాస్త్రి చేతుల మీదుగా 6 తరగతి నుండి10వ తరగతి విద్యార్థులకు మొత్తం 1996 నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జగద్గురు పీఠం నుండి ప్రతి సంవత్సరం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తామని ఇదే విధంగా ఈ సంవత్సరం ఈ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశామని ప్రభుత్వ పాఠశాలకు మా సంస్థ నుండి పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు పాఠశాల హెడ్మాస్టర్ ఆర్.వి.వి.ఎస్.నాగభూషణం మాట్లాడుతూ జగద్గురు పీఠం సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలను వివరించారు దాతల సహాయ సహకారాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాంక్షించారు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జగద్గురు పీఠం హనుమంతరావు జీ సుబ్రమణ్యం కే లీలా కృష్ణ పి.వి.సత్యన్నారాయణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆంధ్ర విశ్వవిద్యాలయం యం ఏ డిగ్రీలో ర్యాంకులు



ములగాడ: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యం ఏ సైకాలజీ విభాగంలో హెచ్పీసీఎల్ సంస్థకు చెందిన ఉన్నతాధికారులైనా కే అప్పారావుకు రెండో ర్యాంకు గాను యు ఎస్ శర్మకు మూడో ర్యాంక్ ఆంధ్ర విశ్వవిద్యాలయానికి వీరిద్దరూ మంచి ర్యాంకులు సాధించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు దీనిలో భాగంగానే సోమవారం ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ నాగేశ్వర రావు చేతులమీదుగా విద్యార్థత పత్రాలను వీరికి అందజేశారు ఈ కార్యక్రమంలో రిజిస్టర్ నిరంజన్ ప్రసాద్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు వీరిరువురికి హెచ్పీసీఎల్ సంస్థ అధికారులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు

# ఉచిత టోల్ ప్లాజా సౌకర్యం కల్పించా

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు**



జర్నలిస్టుల హక్కుల సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు ధర్మాన కృష్ణదాస్‌ని కలసి జర్నలిస్టులకు ఉచిత టోల్ ప్లాజా సౌకర్యం కల్పించాలని కోరిన నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) నాయకులు

అమరావతి: జర్నలిస్ట్ సోదరులకు జరుగుతున్న అన్యాయాన్ని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని 28 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నేషనల్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు ధర్మాన కృష్ణదాస్ కలసి మా జర్నలిస్ట్ హక్కులను కాపాడాలని కోరుతూ నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) వినతిపత్రాన్ని అందచేసి సమస్యలపై చర్చించారు..

ఈ సందర్భంగా ఎన్.ఏ.ఆర్.ఏ ఫౌండర్ మరియు జాతీయ అధ్యక్షులు సురేంద్ర బాబు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ రాష్ట్రంలో ఉన్న అన్ని టోల్ ప్లాజాలలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరినట్లు సురేంద్రబాబు తెలిపారు. జర్నలిస్టు డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత త్వరలో జర్నలిస్ట్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు సురేంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర వ్యవస్థకు ఊపిరి వంటిది.అలాంటి పాత్రికేయ వృత్తిని ఊపిరిగా భావించి జర్నలిస్టులు తమ ప్రాణాలను,కుటుంబాలను సైతం పణంగా పెట్టి సమాజశ్రేయస్సు కొరకు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు.జర్నలిస్టులు ఆర్థికంగా,వృత్తి పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. అలాంటి వారి శ్రేయస్సు కొరకే నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఎన్.ఏ.ఆర్.ఏ) నిరంతరం పోరాడుతుందని అన్నారు.ఈ పోరాటంలో భాగంగా అందరి సహకారాన్ని తీసుకొని ఐకమత్యంగా జర్నలిస్టుల హక్కులను కాపాడుకుంటామని సురేంద్ర బాబు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ధర్మాన కృష్ణదాసు కు ఎన్.ఎ.ఆర్.ఎ ఫౌండర్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు కృతజ్ఞతలు తెలియ చేసారు. మంత్రి ధర్మాన కృష్ణదాస్ ని కలసిన వారిలో జాతీయ అధ్యక్షులు సురేంద్ర బాబు తో పాటు ఎస్ నాగరాజు, ఖాజావలి, రమేష్,,బండి సైదేష్,శివ,హరి,గుంటూరు,కృష్ణ జిల్లాల రిపోర్టర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్రాత పుస్తకాలు పంపిణీ



విశాఖపట్నం : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్,ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి వి.విజయసాయిరెడ్డి జన్మదినం శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 12 వార్డు అక్కయ్యపాలెం, జ్ఞానినికేతం హై స్కూల్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పిల్లలకు 500 నోట్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సనపల చంద్రమౌళి గారు, బాణాల శ్రీను,పోతు సత్యనారాయణ, ముత్యం సూర్యారావు, కొణతాల రేవతిరావు,ముత్యం సుధ,జి.రవిబాబు, కె.పి.రత్నాకర్, నంబల్లా ఈశ్వర రావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధవృద్ధులకు ఆహార పొట్లాల పంపిణీ



కొండ రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో విజయసాయి రెడ్డి జన్మదిన సందర్భంగా అర్ధరాత్రి నుంచే మొదలైన సేవా కార్యక్రమాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి, ఆ పార్టీ తొలి రాజ్యసభ సభ్యులు మరియు ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ అయినటువంటి వేనుంబాక విజయసాయి రెడ్డి జన్మదినం సందర్భంగా ఆ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో అర్ధరాత్రి నుంచే సేవా కార్యక్రమాలు మొదలయ్యాయి. విజయసాయి రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ఫుట్పాత్లపై ఉన్న అనాధ వృద్ధులకు అందరికీ ఉచితంగా నాణ్యమైన ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఆహార పొట్లాలు పొందిన అనాధ వృద్ధుల అందరూ ఎంతో ఆనందంతో నిండు మనసుతో విజయసాయి రెడ్డి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వై.యస్సార్.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీలకర్ర నాగేంద్ర, ఉమా మహేష్, వెంకటేష్, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కారానికి కృషి చేస్తాం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హామీ

ములగాడ: గాజువాక నియోజకవర్గంలో నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని గాజువాక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ సభ్యులు తిప్పల నాగిరెడ్డి హామీ ఇచ్చారు సోమవారం గాజువాక మల్కాపురం విశాఖపట్నం నాయిబ్రాహ్మణుల సంఘ ప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే నాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో సన్మానించారు అనంతరం సంఘ ప్రతినిధులు తమ సమస్యలైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహాయం చేయాలని కోరగా దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఈ సమస్యను అధికారులతో మాట్లాడి సమస్యల సమస్యల పరిష్కార మార్గం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ విశాఖ గౌరవ అధ్యక్షులు అరిపాకి పెంటారావు అధ్యక్షులు చల్లపిల్లి అప్పలరాజు నూకరాజు సుబ్బారావు గాజువాక నాయకులు కొడమంచిలి పాపారావు ముత్యాలరావు గులిమి రాజు త్రినాధ మూర్తి తదితరులు పాల్గొన్నారు



NSTL రోడ్ విస్తరణ పనులను పరిశీలించిన GVMC కమిషనర్ సుజనా , VMR కమిషనర్ భాసంత్ కుమార్ , మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యుడు గణబాబు

# మహిళలందరకూ బీమా సౌకర్యం ఉండాలి

**12న వనితా వాకర్స్ సర్వసభ్య సమావేశం**




విశాఖ సిటీః వనితా వాకర్స్ క్లబ్ నెలవారీ సర్వసభ్య సమావేశం వైశాఖి స్పోర్ట్స్ పార్క్ లో వనితా భవన్ లో అధ్యక్షురాలు జీ. ఉమాదేవి అధ్యక్షతన జరిగింది..ఈ నెల 12 వ తేదీన జరుగబోవు 18 వ వార్షికోత్సవ ఏర్పాట్లను సభ్యులతో సమీక్ష జరిపి తగు నిర్ణయాలను తెలియజేసారు.. ఇందుకు సభ్యులందరూ సహకరించి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు ముఖ్య అతిధి గా పాల్గొన్న భారత జీవిత భీమా సంస్థ డివిజనల్ కార్యాలయం నుండి మేనేజర్ శ్రీ రవికాంత్ గారు మాట్లాడుతూ మహిళలందరికి భీమా ఉంటే ఎంత ధీమా యో తెలియపరిచే ప్రణాలికలను తెలియజేసారు..

1 వ్యక్తిగత భీమా 2 ప్రమాదభీమ. ఏ కాక. 3 గ్రూప్ సభ్రత్వ భీమా దానితో పాటు పొదుపు చేసే అలవాట్లు కూడా అలవడుతుంది అని హితవు పలికారు గ్రూప్ సభ్రత్వ ప్రయోజనాలను ,వివరాలను తెలియజేసి ,అన్ని వయసులవారు ముఖ్యముగా స్కూల్ ,మరియు కాలేజ్ పిల్లలకు ఎంతో అవసరమన్నారు ఈ నెలలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మహిళ సభ్యులకు ముఖ్య అతిధి చేతుల మీదుగా చిరుకానుకలను అందజేశారు.. కమిటీ సభ్యులు ముఖ్య అతిధి ని దుశ్శాలువను, జ్ఞాపిక తో సత్కరించారు.అనంతరం జూన్ నెలలో జరుపుకున్న కార్యక్రమ వివరాలను మరియు 18 వ వార్షికోత్సవ కార్యక్రమ వివరాలను కార్యదర్శి ఎ. మాధవి సభ్యులకు తెలియజేసారు..

కోశాధికారి ఇందిరా దేవి జూన్ నెలలో జరిపిన పెదవిద్యార్థులకు పుస్తకాల పంపిణీ ,నగదు పారితోషికాలతో పాటు ఇప్పటి వరకు జరిగిన ఆదాయ వ్యయ వివరములు తెలియజేసారు

ఈ కార్యక్రమంలో లో అధ్యక్ష, కార్యదర్శులు ఉమాదేవి. మాధవి. ఇందిర. ,ఉపాధ్యక్షులు, జయప్రభాసర్మ,జ్యోతి, శేషుమని,వినీల,లీల జయ,జ్యోత్స్న, ప్రభావతి, స్నేహలత, శకుంతల ,సుమిత్ర ,స్వాతి పాల్గొన్నారు.



*మురళి నగర్ లో వెలిసిన సాయి బాబా ధ్యాన మందిరంలో గురు పౌర్ణమి పూజ మహోత్సవములు ఆహ్వాన పత్రిక విశాఖ శారదా పీఠాధిపతులు సద్గురు స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారికి ఆలయ ప్రధాన కార్యదర్శి సనపల వరప్రసాద్ ఆలయ ఉపాధ్యక్షులు అ రెడ్డి సభ్యులు స్వామివారిని దర్శించి గురు పౌర్ణమి ఆహ్వానపత్రిక అందజేశారు స్వామి మాట్లాడుతూ మురళి నగర్ లో లో గురు పౌర్ణమి శ్రీ సాయినాధుని కి అత్యంత వైభవంగా జరగాలని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆలయ కార్యదర్శిని కోరారు గురువులకే ఆది గురువైన సాయినాధుని దర్శించుకుని భక్తులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన మంగళ ఆశీర్వచనాలు అందజేశారు*

## పరవాడలోఘనంగా విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకులు ముఖ్యఅతిథిగా ఎమ్మేల్యే అదీప్ హజరు



పరవాడ:మండలకేంద్రమైన పరవాడ వైసిపి కార్యలయంలో విజయసాయిరెడ్డి జన్మదిన వేడుకులుఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానికఎమ్మేల్యే అన్నంరెడ్డిఅదీప్ రాజుహజరై అయనచేతులు మీదగాకేక్ కట్ చేసి కార్యకర్తలుకు తినిపించారు. అనంతరము నాయకులు అందరూ విజయసాయిరెడ్డికి జన్మదిశుభాకాంక్షలుతెలిపారు. ఈకార్యక్రమంలో రాష్టసిఇ సిసభ్యులు పైలశ్రీనువాసురావు, జిల్లాప్రధానకార్యదర్శి చుక్క రామునాయుడు, మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు,ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు, రాష్టవిద్యార్థివిభాగం కార్యదర్శి గెడ్డంఉమ,పైలహరేష్ ,వైసిపియూత్ ప్రెసిడెంట్ పెదిశెట్టిశేఖర్ ,బురదరాజు, బండారురామారావు,పైలఅప్పలనాయుడు, వెన్నెలసన్యాశిరావు,బొద్దపుచిన్నారావు,బొండా కనకారావు అదికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తథితర్లు పోల్గొన్నారు.

# ప్రజాసేవకే అంకితమౌతా

- సీ.యం. వైఎస్ జగన్ ఆశయ సాధనకు కృషి చేస్తా
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు
- పుట్టిన రోజు వేడుకల్లో పలు సేవా కార్యక్రమాలు
- మహాస్వామి వారి ఆశీస్సులందుకున్న చొక్కాకుల వెంకటరావు





విశాఖ సిటీ : పార్టీలో పదవులతో సంబంధం లేకుండా, తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే అంకితమౌతానని ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు పేర్కొన్నారు. సోమవారం తన నివాసంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల ముఖ్య నేతల మధ్య తన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చొక్కాకుల మాట్లాడుతూ తాను విశాఖ కేంద్రంగా చిరువ్యాపారిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి మొక్కవోని దీక్షతో అంచెలంచెలుగా ఎదిగానని అన్నారు. వ్యాపారంతో పాటు సామాజిక స్పృహతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో పలు విప్లవాత్మకమైన మార్పులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ఆ మహానేత ఆశయాలకు ఆకర్షితుడనై పార్టీలో చేరి తనవంతు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చొక్కాకుల తెలియజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తూ ప్రజా సేవలోనే ఉంటానని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా చొక్కాకులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయుటకు ఆయన నివాసం వద్దకు చేరుకున్న విశాఖ యంపీ ఎంవివి సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, నగర వైసీపీ అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్త, సంఘ సేవకుడు బోకం శ్రీనివాస్, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు తదితరులు చొక్కాకుల వెంకటరావుకు పుష్పగుచ్ఛాన్ని అందించి, అభిమానులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రంగులు కలిగిన భారీ కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా సీతమ్మధారలోగల పాపాహోంలో 35మంది పిల్లలకు అల్పాహారం, పండ్లు వెంకటరావు పంపిణీ చేశారు. పాపాహోమ్‌లో నందిని అనే బాలిక పుట్టిన రోజు వేడుకలను జరిపించారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్యా ప్రసాదరెడ్డి, రాష్ట్ర నాయకులు సనపల చంద్రమౌళి, రొంగలి జగన్నాథం, పక్కి దివాకర్, రవిరెడ్డి, పీలా వెంకట లక్ష్మి, బానాల శ్రీను, 38వ వార్డు నాయకుడు గుల్లిపల్లి చంద్రమౌళి, ఆదిరెడ్డి చలపతి, ఆదిరెడ్డి అప్పారావు, చొక్కాకుల ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చొక్కాకుల రామకృష్ణ (సెక్రటరీ), తర్రా సతీష్, సిహెచ్. గోవింద్, శ్యామ్, వార్డు అద్యక్షులు, అనుబంధ సంఘల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**చొక్కాకులకు మహాస్వామి వారి ఆశీర్వాదం..**

*వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు పుట్టిన రోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక చింతన కలిగిన చొక్కాకుల తన కుటుంబ సభ్యులతో కలిసి విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి ఆశీస్సులు గైకొన్నారు. చొక్కాకుల వెంకటరావు చినముషిడివాడలోగల శారదా పీఠానికి చేరుకుని పీఠంలోగల పలు దేవతామూర్తులను దర్శించుకుని, రాజశ్యామలా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాస్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. చొక్కాకుల కుటుంబ సభ్యులకు మహాస్వామి వారు మహదాశీర్వచనం గావించారు.*





స్పందన ఫిర్యాదులు త్వరితగతిన

## విచారణ.. పరిష్కారం

- సిటీ పోలీస్ కమిషనర్ ఆర్కే మీనా



విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని పరిష్కరించడం కోసం రాష్ట్ర డి.జి.పి గౌతం సవాంగ్ ఆదేశాల మేరకు విశాఖపట్నం నగర పోలీసు కమిషనరేట్‌లో స్పందన (పబ్లిక్ గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్పందన కార్యక్రమములో భాగముగా నగర పోలీసు కమిషనరేట్ లో ప్రతి సోమవారం ఉదయం 10:30 నుండి 12:30 వరకు భాధితుల నుండి ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తారు. స్పందన కార్యక్రమంలో భాగముగా సోమవారం సిటీ పోలీస్ కమీషనరేట్ పరిధిలో మొత్తం 72 ఫిర్యాదులు స్వీకరించబడ్డాయి. నగర పోలీస్ కమీషనర్ 13 ఫిర్యాదులు స్వీకరించగా మిగిలిన 59 ఫిర్యాదులను నగర పరిధిలో సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించారు. వీటిలో ఆస్తులకు, కుటుంబ కలహాలు, ఆర్థికపరమైన అంశాలకు మరియు చీటింగ్‌లకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. ఈ ఫిర్యాదులకు నగర పోలీస్ కమీషనర్ ఆర్.కే.మీనా, స్పందిస్తూ ఫిర్యాదులపై త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## ఏపీఈపిడిసిఎల్ స్పందన కార్యక్రమం



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమం సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్ అధ్వర్యంలో సీతమ్మధార వద్ద సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో జరిగింది. ఈ స్పందన కార్యక్రమానికి 16 మంది వినియోగదారులు తమ సమస్యలను సి.ఎం.డి.కి విన్నవించుకున్నారు. ప్రధానంగా వినియోగదారులు విద్యుత్ బిల్లులకు సంబంధించి, ట్రాన్స్ఫర్మర్ల మార్పిడి, నూతన కనెక్షన్స్, ఇళ్ళపై నుంచి వెళ్ళుచున్న హెచ్.టి. లైన్ల మార్పిడికి సంబంధించిన సమస్యలపై సి.ఎం.డి.కి వినతులు సమర్పించారు. వినియోగదారుల సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని సి.ఎం.డి. వారికి హామీ ఇచ్చారు. వినియోగదారులు విద్యుత్ సంబంధిత సమస్యలను టోల్ ఫ్రీ నెం. 1912 ద్వారా తెలియజేయవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 10 మంది ఉద్యోగులు తమ బదిలీలకు సంబంధించిన వినతులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో ఏపీఈపిడిసిఎల్ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐఎన్ఎస్ విరాట్ ఇక తుక్కే..!

- ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం లేదు
- కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్

న్యూఢిల్లీః భారత నౌక దళ సేవల నుంచి విశ్రమించిన ప్రతిష్టాత్మక విమాన వాహక యుద్ధ నౌక ఐఎన్ఎస్ విరాట్‌ను తుక్కుగా మార్చాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయించినట్టు ఆ శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్ సోమవారం రాజ్యసభలో ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన రాతపూర్వక సమాధానమిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. 2017లో నౌకదళ సేవల నుంచి ఉపసంహరించిన ఐఎన్ఎస్ విరాట్‌ను ఏ రాష్ట్ర ప్రభుత్వానికి అందచేయడం లేదని చెప్పారు. యుద్ధ నౌకను అప్పగిస్తే ఆర్థికంగా దానిని ఏ విధంగా భరించగలమో వివరించే ప్రతిపాదన ఏ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు అందలేదని స్పష్టం చేశారు.




## స్పందన.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక

విశాఖపట్నం: ప్రజా సమస్యలు, ఫిర్యాధులు, విజ్ఞప్తులను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించే వినూత్న కార్యక్రమం స్పందనకు సోమవారం నుండి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలక్టరేట్‌లో సోమవారం ఉదయం 9 గంటగలకే స్పందన' కార్యక్రమాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు స్పందన' ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు, పిటిషన్లు స్వీకరించి నిర్ణీత కాలవ్యవధిలో సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. ఈ మధ్యకాలంలో అమరావతిలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్లకు, హెచ్ ఓ డి లకు ముఖ్యమంత్రి ఈ విషయంలో దిశా నిర్దేశం చేశారన్నారు. పిర్యాదులు, విజ్ఞాపనలు అందజేసేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రతీ పౌరుని ఎంతో గౌరవంగా ఆదరించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, భూసమస్యలు, మౌలిక వసతుల కల్పన, నవరత్నాల అమలు తదితర అంశాలపై ప్రజలు వారి సమస్యను తెలుపుకుంటారని, వాటిని కంప్యూటర్లో నమోదు చేసి రశీదులను అందజేయాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ నందు, డివిజన్ స్థాయి అధికారులు ఆర్ డి ఓ లవద్ద , మండల స్థాయి అధికారులు ఎం ఆర్ ఓ, ఎం పి డి ఓ లు కలిసి నిర్వహించే 'స్పందన' కార్యక్రమానికి తప్పని సరిగా హాజరు కావాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నేరుగా వచ్చే గీవెన్సెస్/పిటిషన్లకు 72 గంటల లో తగు చర్యలు చేపట్టి పరిష్కరించి తెలియజేయాలన్నారు. ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో ఈ



కార్యక్రమం అమలుపై ఒక సెక్షన్ పని చేస్తుందన్నారు. జిల్లా స్థాయిలో స్పందన కార్యక్రమానికి జాయింట్ కలెక్టరు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, సోమవారం సాయంత్రం 5గంటలకు శాఖల వారీగా అందిన ఫిర్యాదులపై వారు సమీక్ష నిర్వహిస్తారన్నారు.

ప్రతి అధికారి వారి కార్యాలయంలో ఉన్నత స్థాయి అధికారి/సిబ్బందిని ఈ విషయం పై నోడల్ అధికారిగా నియమించి అంతర్గత సర్క్యులర్ ను విడుదల చేయాలన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com